సహజీవన భావనల పావురాయి
# గువ్వలాయి
వారపత్రిక 18-11-2022 ₹ 15/-



# రిజర్వేషన్ రాజకీయాలు





మహిళా మనోగతం మగ మారాజులకు వినిపించేనా?

గీటురాయి
సహజీవన భావనల పావురాయి
వారపత్రిక

**GEETURAI WEEKLY**

Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Email : geeturaiweekly@gmail.com
Website: www.tiptrust.in

సంపుటి 44 సంచిక: 46 హైదరాబాద్
శుక్రవారం 18 నవంబర్ 2022 రూ.15-00
23 రబీ ఉస్సాని 1444 హిజ్రీ

**తొలిగీటు**

ఎవరయితే అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని బలంగా నమ్ముతూ ఆ స్థితిలోనే మరణిస్తారో వారు స్వర్గానికి పోతారు.

– మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

**సంపాదకులు**
**ఎస్.ఎమ్. మలిక్**

**అసోసియేట్ ఎడిటర్**
**అబ్దుల్ వాహెద్**

**ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి**
**ముహమ్మద్ ముజాహిద్**

**సబ్ ఎడిటర్**
**యాఖూబ్ షర్ఫీ**

**గ్రాఫిక్స్**
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

**సర్క్యులేషన్ మేనేజర్**
**అబ్దుల్ జలీల్, 9704317015**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2020-2022 Phone: 24564583. e-mail: geeturaiweekly@gmail.com

**కథ** **26**



స్టేటస్

## లోపల...

| | | |
|---|---|---|
| మునుగోడు | ...... | 04 |
| రిజర్వేషన్ రాజకీయాలు | ...... | 05 |
| స్వర్గంలో తన ఇంటి వారితో... | ...... | 08 |
| సారె జహాసె అచ్ఛా... హిందూ సితా హమారా... | ...... | 10 |
| సెల్‌ఫోన్, ఇంటర్నెట్ ఉచ్చులో పిల్లలు | ...... | 12 |
| మహిళా మనోగతం మగ మారాజులకు వినిపించేనా? | ...... | 14 |
| విజయానికి నాంది | ...... | 16 |
| వెలుగుబాట (తఫ్‌హీముల్ ఖుర్ఆన్ అనువాదం) | ...... | 18 |
| అడుగుజాడలు | ...... | 19 |
| సృష్టికర్త ఆరాధనే విజయానికి సోపానం | ...... | 21 |
| మాదక ద్రవ్యాల నిషేధం | ...... | 22 |
| కృతజ్ఞత | ...... | 24 |
| స్టేటస్ (కథ) | ...... | 26 |
| కెప్టన్ అబ్బాస్ అలీ | ...... | 28 |
| సంక్షిప్త భారతం | ...... | 32 |
| సర్వత్రా | ...... | 33 |
| మనుషులు 3 రకాలు | ...... | 34 |

**సర్కార్ vs గవర్నర్**




మరోసారి రాజుకుంది
రాజ్ భవన్ వివాదం
సర్కారు 'సై'ల మధ్య
నడుస్తోంది సంవాదం!
రారమ్మని సబితమ్మకు
పంపినదట ఆహ్వానం
వస్తున్నదో లేదో మరి
ఏమైతదో వ్యవహారం!!

*– యం.డి. ఉస్మాన్ ఖాన్*

# ఆలోచన

## మునుగోడు

**హుజూరాబాద్** మాదిరిగా మునుగోడులో కూడా విజయ పతాకం ఎగరవేయాలనుకున్న బీజేపీ ఆశలు ఆవిరయ్యాయి. టీఆరెస్ ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. మునుగోడు ఎన్నికలకు కారణం బీజేపీ రాజకీయ వ్యూహాలు. ఈ నియోజక వర్గంలో కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి పలుకుబడి ఉపయోగించుకుని రాజకీయంగా హ్యాట్రిక్ కొట్టాలనుకున్నారు. దుబ్బాక, హుజూరాబాద్ తర్వాత మునుగోడు గెలిస్తే ఇక తెలంగాణాలో టీఆరెస్‌ను మట్టికరిపించవచ్చునేది వ్యూహం.

మునుగోడుకు బీజేపీ ఎంత ప్రాముఖ్యం ఇచ్చిందంటే స్వయంగా హోంమంత్రి అమిత్ షా వచ్చారు. రాజగోపాల రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించారు. హుజూరాబాద్‌లో కూడా ఇలాగే చేశారు. అక్కడ ఈటెలను పార్టీలోకి పిలిచి ఎన్నికలు జరిగేలా చేసి గెలుపు సాధించి టీఆరెస్‌ను దెబ్బతీశారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ తన బలాన్ని చాలా పెంచుకుంది.

2018 ఎన్నికల్లో టీఆరెస్ 88 స్థానాలు గెలుచుకుంది. బీజేపీకి కేవలం ఒక్క స్థానం లభించింది. చాలా నియోజక వర్గాల్లో బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా గల్లంతయ్యాయి. కాని తర్వాత జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ నాలుగు స్థానాలు గెలుచుకుని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దుబ్బాక, హుజూరాబాద్ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో విజయాలు బీజేపీకి కొత్త ఊపు ఇచ్చాయి. 2023లో తెలంగాణాలో జెండా ఎగరేయగలమని అనుకున్నారు. కర్నాటక తర్వాత దక్షిణాదిన తెలంగాణా బీజేపీకి దొరికినట్లే అనుకున్నారు.

మిషన్ 2023లో భాగంగానే జాతీయ కార్యవర్గ సమావేశం బీజేపీ హైదరాబాద్‌లో నిర్వహించింది. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, అధ్యక్షుడు నడ్డా తదితర నేతలు తరచూ తెలంగాణా సందర్శించారు. బీజేపీ వ్యూహాలు గమనించిన కేసీఆర్ బీజేపీపై దాడి తీవ్రం చేశారు. జాతీయ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు ప్రకటించారు. రాజగోపాల రెడ్డిని ఆహ్వానించి మునుగోడు ఉపఎన్నిక జరిగేలా చేయడం రాజకీయ వ్యూహంలో భాగమే. టీఆరెస్ ఈ వ్యూహాలను గమనించి, అడ్డుకునే ప్రయత్నాలు తీవ్రంగా చేసింది. రాజగోపాల రెడ్డి ఒక ఇంటర్వ్యూలో తన కుటుంబ కంపెనీకి కేంద్రం నుంచి 18 వేల కోట్ల కాంట్రాక్టు దొరికిందని చెప్పిన మాటలను కూడా టీఆరెస్ పూర్తిగా ఉపయోగించుకుంది. ఉప ఎన్నికలు గెలవడానికి రాజగోపాలరెడ్డి 500 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధపడ్డారని కేటీఆర్ అన్నారు. టీఆరెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నాల వార్తలు వచ్చాయి. కేసీఆర్ పూర్తి స్థాయిలో బీజేపీపై దాడి చేస్తూ ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా బీజేపీ ప్రభుత్వాలు పడగొట్టే ప్రయత్నాల్లో ఉందని ఎదురు దాడులు ప్రారంభించారు.

బీజేపీ, టీఆరెస్ మధ్య మునుగోడు కోసం హోరాహోరి పోరు జరిగింది. కాని గమనించవలసిన విషయమేమిటంటే, ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు టీఆరెస్ ప్రవేశపెట్టింది. రైతుబంధు, దళితబంధు, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ వంటి పథకాలు అమలవుతున్నాయి. కాబట్టి టీఆరెస్ భారీ మెజారిటీతో గెలవాలి. కాని సర్వశక్తులు ఒడ్డినా, మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ నడుంకట్టినా అత్తెసరు మెజారిటీ మాత్రమే వచ్చింది. యువత టీఆరెస్‌కు దూరమై బీజేపీకి దగ్గరవుతుందన్న సంకేతాలు అందుతున్నాయి.

మరోవైపు మునుగోడు ఎన్నికలో డబ్బు ఏరులై పారింది. పోలీసుల తనిఖీల్లో పలుచోట్ల డబ్బు పట్టుబడింది. పోలింగ్ జరుగుతున్న సమయంలో కొందరు పోలింగ్ బహిష్కరించారు. ఓటు వేసేది లేదని భీష్మించారు. ఎందుకంటే, తమకు ఏ పార్టీ డబ్బులు ఇవ్వలేదు కాబట్టి ఓటు వేయమని చెప్పారు. భారత ప్రజాస్వామ్యంలో ఇది విచిత్రమైన పరిస్థితి ఓటర్లే డబ్బులు డిమాండ్ చేయడం.

మునుగోడులో గెలవడానికి పార్టీలు ఎన్నికల్లో ఎంతగా డబ్బు ఖర్చు పెట్టాయంటే, అత్యంత ఖరీదైన ఎన్నికగా మారింది. డబ్బులు పంచిపెట్టడానికి పార్టీలు, అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. డబ్బులు స్వీకరించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. అంతేకాదు, డబ్బులు ఇవ్వకపోతే ఓటేసేది లేదంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఏ స్థాయికి పార్టీలు దిగజార్చాయో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. మునుగోడులో ఎవరు గెలిచినా కాని చివరకు ఓడింది ప్రజాస్వామ్యమే.

**అబ్దుల్ వాహెద్**




# రిజర్వేషన్ రాజకీయాలు

**బీహార్ ముఖ్యమంత్రి** నితీష్ కుమార్ రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించి పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆర్థికంగా వెనుక బడిన అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లను సమర్థించిన తర్వాత నితీష్ కుమార్ ఈ వ్యాఖ్య చేశారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఉందని ఇందులో 27 శాతం ఓబిసీలకు, 15 శాతం షెడ్యూల్డ్ కులాలకు, 7.5 శాతం షెడ్యూల్డ్ తెగలకు వర్తిస్తాయని, ఇప్పుడు అగ్రవర్ణ పేదలకు కల్పిస్తున్న 10 శాతం రిజర్వేషన్లు ఓబిసీల రిజర్వేషన్లను దెబ్బతీస్తాయని ఆయన అన్నారు. దాంతోపాటు ఆయన కులాల వారి జనగణన చేయాలని మరోసారి డిమాండ్ చేశారు.

అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన కనిపించింది. ఒకే పార్టీలో కూడా వివిధ నేతలు వేరువేరుగా మాట్లాడడం వినిపించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లోను, విద్యాసంస్థల్లో ప్రవేశాల్లోను ఈ రిజర్వేషన్లు వర్తిస్తాయి. కాంగ్రెసు రాజ్యసభ సభ్యుడు జైరాం రమేష్ ఈ తీర్పును స్వాగతించారు. కాని తమిళనాడుకు చెందిన పార్లమెంటు సభ్యులు ఈ తీర్పు పట్ల అంత సంతృప్తి కలిగి లేరు. ఢిల్లీకి చెందిన కాంగ్రెసు నాయకుడు ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకించడమే కాదు సుప్రీంకోర్టు అగ్రవర్ణ మనస్తత్వాన్ని ప్రదర్శించిందని కూడా వ్యాఖ్యానించారు. శివగంగ నుంచి కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు చిదంబరం ఈ తీర్పును స్వాగతించలేమని అన్నారు. తమిళనాడుకు చెందిన మరో కాంగ్రెసు ఎం.పీ జ్యోతిమణి మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాటానికి ఈ తీర్పు ఎదురుదెబ్బగా వర్ణించారు.

తమిళనాడులో డిఎంకే పార్టీ ఈ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమిళనాడులో డిఎంకే, కాంగ్రెసు పార్టీలు రెండు కూడా ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నాయి. కాని కాంగ్రెసులో ఇతర నేతలు ఈ తీర్పును స్వాగతిస్తున్నారు. లోక్‌సభలో కాంగ్రెసుకు 53 మంది సభ్యులున్నారు. ఇందులో 8 మంది తమిళనాడుకు చెందినవారు. తమిళ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

కాంగ్రెసు పార్టీలో జైరాంరమేష్ వంటి నేతలు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించిన క్రెడిట్ తమదే అని చెప్పుకునే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించిన ప్రక్రియ వల్లనే నేడు ఈ రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2005లో ఏర్పాటు చేసిన కమీషన్ 2010లో తన నివేదికను సమర్పించింది. ఆ తర్వాత అనేక చర్చలు జరిగాయి. చివరకు 2014లో బిల్లు సిద్ధమయ్యిందని జైరాంరమేష్ అన్నారు. కాని మోడీ ప్రభుత్వం ఈ చట్టం చేయడానికి ఐదేళ్ళ సమయం తీసుకుందని తప్పుపట్టారు.

సహజంగానే బీజేపీ ఈ తీర్పును తమ విజయంగా చెప్పుకుంది. దేశంలోని పేదలకు సామాజిక న్యాయం కల్పించామని చెప్పుకున్నారు. ప్రధాని నరేంద్రమోడీ గారి గరీబ్ కల్యాణ్ సాధించిన విజయంగా

చెప్పుకున్నారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెసు నేతలు కూడా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు.

సుప్రీంకోర్టు మెజారిటీ తీర్పు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించే 103వ రాజ్యాంగ సవరణను 3:2 మెజారిటీతో సమర్థించింది. ఈ తీర్పు పట్ల ప్రముఖ ఇంగ్లీషు పత్రికల్లోను మిశ్రమ స్పందన కనిపించింది.

ది హిందూ పత్రిక సంపాదకీయంలో కేవలం అగ్రవర్ణ పేదలకు మాత్రమే వర్తించేలా స్వల్పాదాయ కుటుంబాలకు రిజర్వేషన్లు కల్పించడం ప్రశ్నార్థకమని, అన్ని వర్గాలకు ఇందులో స్థానం ఉండాలని రాసింది. అన్ని వర్గాల్లోను పేదలకు ఈ రిజర్వేషన్లు వర్తించేలా చేయాలని పేర్కొంది. ఆదాయ పరిమితిని కూడా తగ్గించాలని, ఆ విధంగా ఓబిసి, యస్సీ, యస్టీలలో మెరిట్ లిస్టుల్లో స్థానం పొందలేని నిరుపేదలు కూడా లాభపడతారని రాసింది.

టైమ్సు ఆఫ్ ఇండియా సంపాదకీయం ఈ తీర్పును స్వాగతించింది. ఆర్థిక రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు న్యాయబద్ధత కల్పించిందని చెప్పింది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ తీర్పులో మైనారిటీ జడ్జిమెంటుపై కూడా దృష్టిపెట్టాలని కోరింది. దళితులు, సామాజిక, విద్యాపరమైన వెనుకబడిన వర్గాల్లో కనబడుతున్న భయసందేహాలను కూడా దూరం చేయాలని చెప్పింది. హిందూస్తాన్ టైమ్సు సంపాదకీయంలో రిజర్వేషన్ మౌలిక స్వభావాన్ని ఈ తీర్పు మార్చేసిందని పేర్కొంది. ఈ రిజర్వేషన్ల తర్వాత దేశజనాభాలో చాలా మంది రిజర్వేషన్లకు అర్హత పొందినట్లే అని పేర్కొంది.

టెలిగ్రాఫ్ సంపాదకీయంలో ఈ తీర్పును స్వాగతిస్తూనే ఇందులో కొన్ని ఇబ్బందికరమైన అంశాలున్నాయని రాసింది. ఇతర రిజర్వేషన్లున్న వర్గాల్లోని పేదలకు ఇది వర్తించకపోవడాన్ని గురించి ప్రశ్నించింది. నిస్సందేహంగా అగ్రవర్ణాలు ఈ తీర్పు వల్ల సంతోషిస్తాయని, 2024 ఎన్నికలు కూడా దగ్గరలోనే ఉన్నాయని రాసింది. అగ్రవర్ణాలు ఈ తీర్పు పట్ల సంతోషించినా దళిత వెనుకబడిన వర్గాలు ఈ తీర్పును అగ్రవర్ణాలకు మరిన్ని అవకాశాలిచ్చే చర్యగా భావిస్తున్నాయి.

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఈ నిర్ణయం జరిగిన 2019లోనే టైమ్సు ఆఫ్ ఇండియా దీని గురించి రాసింది. ఈ నిర్ణయం తర్వాత దేశజనాభాలో దాదాపు అందరూ ఏదో ఒక రిజర్వేషన్ కోటా పొందే పరిస్థితి వస్తుందని పేర్కొంది. 8 లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వారి లెక్కలు చూస్తే దేశంలో దాదాపు 95 శాతం ప్రజలు ఈ ఆదాయపరిమితి పరిధిలోకి వస్తారు. అంతేకాదు, ఏడాదికి 8 లక్షలు సంపాదించే కుటుంబం జాతీయ సగటు కన్నా కాస్త పైస్థాయిలో ఉన్నట్లే అని కూడా చాలా మంది పేర్కొన్నారు. అలాగే దేశంలోని భూయాజమాన్యం లెక్కలు చూస్తే దాదాపు 86 శాతం మంది ఐదెకరాల కన్నా తక్కువ కలిగినవారు. అలాగే దేశంలో 80 శాతం వరకు ప్రజలు 500 గజాల కన్నా తక్కువ విస్తీర్ణం ఉన్న ఇండ్లలోనే నివసిస్తున్నారు. కాబట్టి అగ్రవర్ణ పేదలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించడమంటే ఇతర రిజర్వేషన్ సౌకర్యాలున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసి వర్గాల్లోని పేదలకు ఇవి వర్తించవు. దేశంలో ఎస్సీ, ఎస్టీల జనాభా 23 శాతం. ఓబీసీ జనాభా 40 నుంచి 50 శాతం ఉంటుంది. అంటే ఈ ప్రజల్లో పేదలెవ్వరు అగ్రవర్ణ పేదలకు ఇచ్చే రిజర్వేషన్లలో భాగం పొందలేరు. నిజానికి ఈ వర్గాల్లోనే పేదలు ఎక్కువగా ఉన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే దేశజనాభాలో కేవలం 37 శాతం ఉన్న అగ్రవర్ణాల్లోని పేదలకు మాత్రమే ఈ 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ జనాభా ఇప్పటికే ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అధిక ప్రాతినిథ్యం కలిగి ఉంది. ఇందులో మధ్యతరగతిలో మెరిట్ లిస్టులో రాలేని వారికి ఇప్పుడు ఈ పదిశాతంలో అవకాశాలు లభిస్తాయి.

గమనించవలసిన విషయం ఏమిటంటే షెడ్యూల్డ్ తరగతుల్లో 40 శాతం మంది నిరుపేదలు. షెడ్యూల్డ్ తెగలకు లభిస్తున్న రిజర్వేషన్లు 7.5 శాతం మాత్రమే. కాబట్టి షెడ్యూల్డ్ తెగల్లో రిజర్వేషన్లు పొందలేని పేదలకు ఇప్పుడు రిజర్వేషన్లు లేవు. ఎందుకంటే, మీ వాళ్ళందరికీ ఏడున్నర శాతం ముందే ఇచ్చాం కాబట్టి మీరు పేదలైనా, మహా పేదలైనా సరే ఇందులో మీకు రిజర్వేషన్లు లేవని చెప్పడమే.

ఇప్పటి వరకు రిజర్వేషన్లు కొన్ని వర్గాలకు, సముదాయాలకు, కులాలకు ఉండేవి. రిజర్వేషన్లకు ఆధారం కులంగా ఉండేది. ఇందులో క్రీమీ లేయర్ నిబంధన ద్వారా పేదలకు రిజర్వేషన్ సౌకర్యం లభించేలా చేశారు. కాని ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రిజర్వేషన్ వ్యవస్థ మౌలిక స్వభావం మారింది. పేదరికం ఆధారంగా కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించే కొత్త మార్పు ఇది.

ఏది ఏమైనా చాలా రాజకీయ పార్టీలు కూడా ఈ మార్పును స్వాగతించాయి. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, మజ్లిస్, డిఎంకే పార్టీలు మాత్రమే పార్లమెంటులో వ్యతిరేకించాయి. విచిత్రమేమిటంటే కులప్రాతిపదికన రిజర్వేషన్లను సైద్ధాంతికంగా కోరుకునే పార్టీలు కూడా ఈ రిజర్వేషన్లను సమర్థించాయి. 2019లో బహుజనసమాజ్ పార్టీ ఈ నిర్ణయాన్ని సమర్థించింది. సమాజ్‌వాది పార్టీ, జనతాదళ్ యునైటెడ్ వగైరా పార్టీలు కూడా దీన్ని సమర్థించాయి.


**ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్**

**భారతదేశపు మొట్టమొదటి ఇస్లామిక్ కాల్ సెంటర్.**

తెలుగు – హిందీ – ఇంగ్లీష్ – తమిళం – కన్నడ – మరాఠీ – బెంగాలీ

భాషలలో సేవలందిస్తుంది. ఇస్లామ్‌కు సంబంధించిన అపోహలు, అపార్థాలను దూరంచేస్తూ, ఉదయం 8గం. నుండి రాత్రి 12గం. వరకు ఇస్లాం యొక్క సరియైన పరిజ్ఞానాన్ని అందిస్తుంది.

ఇస్లాంకు సంబంధించిన సందేహాల సమాధానం కోసం,

**ఉచితంగా దివ్యఖుర్‌ఆన్ కోసం సంప్రదించండి:**

**1800 572 3000**

ఇక్కడ ఆలోచించవలసిన విషయమేమిటంటే, దేశంలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలవుతున్నాయి. పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో రిజర్వేషన్లు ఎన్నడూ భాగం కాదు. సంక్షేమ కార్య క్రమాల ద్వారా పేదరికాన్ని పారద్రోలడానికి ప్రభుత్వాలు పని చేస్తుంటాయి. రిజర్వేషన్ల ఉద్దేశ్యం వేరు. వివక్ష కారణంగా వెనుక బడిన సముదాయాల ప్రాతినిథ్యాన్ని పెంచడానికి ఉద్దేశించినవి. రిజర్వేషన్లు ఇంతవరకు కుల ప్రాతిపదికన ఉండేవి. ఇప్పుడు కుటుంబ ఆర్థిక స్థితి కొత్త ప్రాతిపదికగా వచ్చి చేరింది. కులప్రాతి పదికన ఇస్తున్న రిజర్వేషన్లపై వీటి ప్రభావం పడకపోవచ్చు. ఎందుకంటే ఈ పదిశాతం రిజర్వేషన్లు జనరల్ కోటా నుంచి కేటాయిస్తామంటు న్నారు. కాని జనరల్ కోటా నుంచి పదిశాతం అగ్రవర్ణాల్లోని పేదలకు కేటాయించడం వల్ల జరిగేదేమిటి? నిజానికి అగ్రవర్ణ ప్రాతినిథ్యం ప్రభుత్వ ఉద్యోగాల్లోను, విద్యాసంస్థల్లోను వారి జనాభా శాతానికి మించి ఉందన్నది అందరికీ తెలిసిన వాస్తవమే. ఇప్పుడు 8 లక్షల ఆర్థిక పరిమితితో అగ్రవర్ణ పేదలకు కేటాయించిన రిజర్వేషన్లు ఈ సముదాయాల్లోని మధ్యతరగతికి ఉపయోగపడడం వల్ల వాటి ప్రాతనిథ్యం పెరుగుతుంది. అయినప్పటికీ ఆశ్చర్యకరమైన విషయ మేమిటంటే, మండల్ పార్టీలుగా, అంబేద్కర్ పార్టీలుగా పేరుపడిన వారు కూడా వీటికి మద్దతిస్తున్నారు.

తొంభయ్యవ దశకంలో మండల్ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. ఓబిసిలకు రిజర్వేషన్ల సమస్య ముందుకు వచ్చింది. మండల్ పార్టీలు, అంబేద్కర్ పార్టీలు ముందుకు వచ్చాయి. కులప్రాతిపదికన రాజకీయ సమీకరణాలు కూడా ప్రారంభమయ్యాయి. కాని ఇప్పుడు ఈ పార్టీలు కూడా పదిశాతం అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల పక్షాన ఉన్నాయంటే దేశంలో మారుతున్న రాజకీయ కథనానికి ఇది నిదర్శనం. ఉదాహ రణకు ఈ తీర్పు తర్వాత రాష్ట్రీయ జనతాదళ్ పై బీజేపీ దాడి ప్రారం భించింది. ఆర్థికంగా బలహీనవర్గాలకు రాష్ట్రీయ జనతాదళ్ రిజర్వే షన్లను వ్యతిరేకిస్తుందని ప్రచారం ప్రారంభించింది. వెనుకబడిన వర్గాల కోసం పనిచేసే రాజకీయ పార్టీలకు అగ్రవర్ణాల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నట్లు మాట్లాడుతున్నారు. వెంటనే రాష్ట్రీయ జనతాదళ్ డ్యామేజీ కంట్రోల్ కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల పట్ల తమకు అప్పుడు కాని, ఇప్పుడు కాని అభ్యంతరం లేదని ప్రకటించింది. ఎందుకంటే రాష్ట్రీయ జనతాదళ్ రాజకీయ ప్రయోజనాలకు అగ్రవర్ణాలు దెబ్బతీసే ప్రమాదం ఉంది కాబట్టి. లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీని వెనుకబడిన వర్గాల పార్టీగా నడిపించారు. కాని ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ పార్టీని ఆర్థిక పురోగతి కోసం పనిచేసే పార్టీగా ప్రజల్లో గుర్తింపు సంపాదించ డానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలకు దెబ్బ తగలకుండా జాగ్రత్త పడుతున్నారు. సామాజిక న్యాయం దశ ఇప్పుడు రాజకీయాల్లో లేదని తేజస్వీ ఒకసారి చెప్పారు.

తొంభయ్యవ దశకం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. అప్పట్లో మండల్, కమండల్ రాజకీయాలు హోరాహోరీగా సాగాయి. కాని తర్వాత మండల్ రాజకీయాలు నిర్వీర్యమైపోయాయి. ఇప్పుడు కేవలం కమండల్ రాజకీయాలే ఎన్నికల్లో ఉపయోగపడే పరిస్థితు లున్నాయి. మండల్ పార్టీల ఓట్లను బీజేపీ కొల్లగొట్టింది. ఒక్క తమిళనాడులో మాత్రమే బీజేపీకి ఈ విషయంలో ప్రతిఘటన ఉంది. మరెక్కడా లేదు. నిజానికి ఇప్పుడు రాజకీయాలు మొదటి దశకు చేరుకున్నాయి. అంటే మండల్‌కు ముందు దశ. అప్పట్లో కాంగ్రెసు బలంగా ఉండేది. దళితులు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ హిందువులు కూడా కాంగ్రెసుతో ఉండేవారు. మైనారిటీలు కూడా కాంగ్రెసు పక్షాన ఉండేవారు. మండల్ రాజకీయాల తర్వాత కాంగ్రెసు దళిత బలహీనవర్గాల ఓట్లను మండల్ పార్టీలకు కోల్పోయింది. ఇప్పుడు కాంగ్రెసు స్థానంలో బీజేపీ దళిత, బలహీనవర్గాలు, అగ్రవర్ణాలు అందరి పార్టీగా మారింది. ఒక్క మైనారిటీ ఓట్లు తప్ప. కులరాజకీయాలకు ఇప్పుడు కాలం చెల్లింది. తమిళనాడులో కూడా స్టాలిన్ భాషా ప్రాతిపదికన కమండల్ రాజకీయాలను ఎదిరిస్తున్నారే కాని కులరాజకీయాలు కాదని గుర్తించాలి.

సుప్రీంకోర్టు తీర్పు గుజరాత్ ఎన్నికల్లో బీజేపీకి కలిసి వచ్చే అంశం. పాటిదార్లు ఎప్పటి నుంచో రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారు. 2015లో పాటిదార్ అనామత్ ఆందోళన ద్వారానే హార్దిక్ పటేల్ రాజకీ యాల్లోకి వచ్చాడు. పాటిదార్ ఆందోళనకు ముందు రాజస్థాన్‌లో గుజ్జర్లు రిజర్వేషన్ల కోసం ఉద్యమించారు. గుజరాత్‌లో పాటిదార్లు 20 శాతం ఉన్నారు. 1995 నుంచి 2017 వరకు గుజరాత్‌లో బీజేపీ గెలుపు వెనుక పాటిదార్లే ఉన్నారు. పాటిదార్ల రిజర్వేషన్ల సమస్య తర్వాత సౌరాష్ట్రలో బీజేపీకి ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ తర్వాత బీజేపీ పాటిదార్లను బుజ్జగించడం ప్రారంభించింది. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు తర్వాత పాటిదార్లు బీజేపీకి పూర్తి మద్దతు ఇస్తారు. హార్దిక్ పటేల్ కూడా ఇప్పుడు బీజేపీలోనే ఉన్నాడు.

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మహారాష్ట్రలో కూడా రాజకీయాలు మారు తున్నాయి. మరాఠాలు రిజర్వేషన్లు అడుగుతున్నారు. ఇప్పుడు ఈ రిజర్వేషన్లలో మరాఠాలతో పాటు ముస్లిములకు కూడా రిజర్వేషన్ల హక్కు లభించింది.

భారతదేశంలో రిజర్వేషన్ల చరిత్ర చాలా పాతది. బ్రిటీషు కాలంలోను రిజర్వేషన్లు ఉన్నాయి. 1909లో బ్రిటీషు రాజ్ రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చారు. 1932లో బ్రిటీషు వారు కమ్యునల్ అవార్డు ప్రకటించారు. ఇవి కూడా రాజకీయ రిజర్వేషన్లు. ముస్లిములకు, సిక్కులకు, భారత క్రయిస్తవు లకు, ఆంగ్లో ఇండియన్లకు, యూరోపియన్లకు కల్పించిన రిజర్వేస్లు ఇవి. ఆ తర్వాత భారతదేశం స్వతంత్రం పొందింది. యస్సీ, యస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు కాని బ్రిటీషువారు ముస్లిములకు ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేశారు. తర్వాత మండల్ కమీషన్ వచ్చింది. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు వచ్చాయి. కాని ఎవ్వరు ముస్లిముల రిజర్వేషన్ల గురించి మాట్లాడలేదు.

ఇప్పుడు అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఇందులో ముస్లిములకు కూడా అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. కాని ఎంతవరకు ఈ రిజర్వేషన్లు ఉపయోగపడతాయో వేచి చూడాలి. కాని ఒకటి మాత్రం నిజం, భారతదేశంలో రిజర్వేషన్ల స్వరూప స్వభావాలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. ✤



# స్వర్గంలో తన ఇంటివారితో...

- నసీరా బేగం

**కారుణ్యప్రభువైన** అల్లాహ్ తన గ్రంథంలో స్వర్గ దృశ్యాలను ఎన్నో విధాలుగా ప్రస్తావించాడు. అందులో ఒక అందమైన దృశ్యం ఏమిటంటే, మనిషి తన భార్యాబిడ్డలతో, తన కుటుంబసభ్యులతో స్వర్గంలో ప్రవేశించటం. సాధారణంగా ప్రతి మనిషి తన భార్యా పిల్లలను అమితంగా ఇష్టపడతాడు. వారికి సకల సౌఖ్యాలు లభించాలని తాపత్రయపడతాడు. కనుకనే వారి కోసం చెమటోడ్చి కష్టపడతాడు. వారు సుఖాలు అనుభవిస్తూ ఉంటే అతను ఎంతో సంతోషపడుతూ ఉంటాడు. ఇది మనిషి స్వభావం. ఈ స్వభావం రీత్యా పరలోకంలో కూడా తన భార్యాపిల్లలు తనకు తోడుగా ఉండాలని భావిస్తాడు. అతని ఈ కోరిక అసహజమైనది ఏమీ కాదు. అల్లాహ్ కూడా అతని ఈ కోరికను గౌరవిస్తాడు. సంతోషి స్తాడు. వాటి ఏర్పాట్లు చేశానని తన గ్రంథం ద్వారా తెలియజేశాడు కూడా. కాని వాటికి కొన్ని షరతులు ఉన్నాయి. వారు కూడా సజ్జనులై ఉండాలి. దైవాజ్ఞలను పాలించి ఉండాలి. దైవ సంతోష కార్యాలు చేసి ఉండాలి. ఆ తరువాత అల్లాహ్ వారికి ప్రసాదించే ఉన్నత స్థానాల గురించి దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా సెలవి చ్చాడు: వారి ప్రవర్తన ఎలా ఉంటుందంటే, వారు అల్లాహ్‌తో చేసుకున్న తమ ఒడంబడికను నెరవేరుస్తారు. దానిని దృఢపరిచిన తరువాత భంగపరచరు. వారి వైఖరి ఎలా ఉంటుందంటే, స్థిర పరచండి అని అల్లాహ్ ఆదేశించిన సంబంధాలను స్థిరపరుస్తారు. తమ ప్రభువునకు భయపడుతూ ఉంటారు. వారి పరిస్థితి ఎలా ఉంటుందంటే, తమ ప్రభువు ప్రసన్నత కోసం సహనంతో వ్యవహరి స్తారు. నమాజును స్థాపిస్తారు. మేము ప్రసాదించిన ఉపాధి నుండి బహిరంగంగా, రహస్యంగా ఖర్చు చేస్తారు. చెడును మంచి ద్వారా పారద్రోలుతారు. పరలోక గృహం వారి కొరకే ఉన్నది. అంటే వారికి శాశ్వత నివాస స్థలంగా ఉండే ఉద్యాన వనములు. వారు కూడా వాటిలో ప్రవేశిస్తారు. వారి పూర్వీకులలో, వారి భార్యలలో, వారి సంతానంలో సజ్జనులైన వారు కూడా వారితో అక్కడకు పోతారు. ప్రతి వైపు నుండి దైవదూతలు వారికి స్వాగతం పలకటానికి వస్తారు. వారితో ఇలా అంటారు: మీపై శాంతి వర్షించుగాక! ప్రపంచంలో మీరు సహనంతో వ్యవహరించటం వల్ల ఈ రోజు మీరు దీనికి అర్హులయ్యారు. ఎంత మంచి పరలోక గృహం! ఇక వారు, అల్లాహ్‌తో చేసుకున్న ఒడంబడికను దృఢపరచిన తరువాత భంగపరిచేవారు, అల్లాహ్ కలపండి అని ఆదేశించిన సంబంధాలను త్రెంచేవారూ, ధరణిపై కల్లోలాన్ని వ్యాపింప జేసే వారూ, వారు శాపానికి అర్హులు. వారి కొరకు పరలోకంలో బహు చెడ్డ నివాసం ఉన్నది. (13: 20-25)

ఈ వాక్యాలలో కారుణ్య ప్రభువు మనిషికి శుభవార్తను ఇచ్చాడు. అదేవిధంగా అశుభవార్తను కూడా ఇచ్చాడు. కాని బహుకొద్ది మంది మాత్రమే భార్యాపిల్లల పరలోకం గురించి ఆలోచిస్తారు. వారిని నరకం నుండి రక్షించటానికి, స్వర్గంలో తనతోపాటు ప్రవేశింపజెయ్యటానికి కృషి చేస్తారు. ఎందుకంటే ఇది కొంచెం కష్టమైన కార్యం. దానికోసం ఎక్కువ కాలం కష్టపడవలసి ఉంటుంది. కాని గంభీరంగా ఆలోచించవలసిన విషయమేమిటంటే మనిషి ఇంతగా ఇష్టపడే జీవితాంతం తోడుగా ఉన్న భార్యాపిల్లలు గనక దురదృష్టవశాత్తు స్వర్గంలో తనతోపాటు ఉండకపోయినట్లయితే

అప్పుడు అతని పరిస్థితి ఎలా ఉంటుంది అనేది. దానికి భిన్నంగా వారందరూ తనతోపాటు స్వర్గ వనాలలో విహరిస్తూ ఉంటే అతని సంతోషాలు ఎలా ఉంటాయి అనేది. కనుక తన బాధ్యతలో ఉన్నవారి కోసం, తనను క్షమించమని అల్లాహ్‌ను అర్థిస్తూ ఉండాలి. అలాంటి వారి కోసం దైవదూతలు కూడా ప్రార్థిస్తారని దివ్య ఖుర్‌ఆన్‌లో సెలవీయబడింది:

దైవ సింహాసనాన్ని మోసే దైవదూతలు, ఆ సింహాసనం చుట్టూ ఉండే దైవదూతలూ, అందరూ తమ ప్రభువును స్తుతిస్తూ ఆయన పవిత్రతను కొనియాడుతున్నారు. వారు ఆయనను విశ్వసిస్తున్నారు, విశ్వసించేవారిని క్షమించు అని ప్రార్థనలు చేస్తున్నారు. వారు ఇలా అంటారు : ప్రభూ! నీవు నీ కారుణ్యంతో, నీ జ్ఞానంలో ప్రతి వస్తువుపై వ్యాపించి ఉన్నావు కనుక పశ్చాత్తాపంతో నీ వైపునకు మరలిన వారిని, నీ మార్గాన్ని అనుసరించిన వారిని క్షమించు. వారిని నరకయాతన నుండి కాపాడు. ప్రభూ! ఇంకా, వారిని శాశ్వతంగా ఉండే స్వర్గ వనాలలో ప్రవేశింపజెయ్యి. వాటిని గురించి నీవు వారికి వాగ్దానం చేసి ఉన్నావు. వారి తల్లిదండ్రులలో, వారి భార్యలలో, వారి సంతానంలో సజ్జనులైన వారిని కూడా వారితో పాటే అక్కడకు చేర్చు. నిస్సందేహంగా నీవు మహా శక్తిసంపన్నుడవు. మహా వివేకవంతుడూను. వారిని చెడుల నుండి కాపాడు. ప్రళయం నాడు నీవు చెడుల నుంచి కాపాడేవాడిని నీవు ఎంతో కరుణించావన్నమాట. ఇదే గొప్ప సాఫల్యం. (40: 7-9)

ఈ వాక్యంలో ప్రస్తావించబడిన శుభవార్త దైవప్రవక్త(స) గారి అనుచరులకు మరియు ఆయన(స), ఆయన(స) గారి అనుచరుల అడుగుజాడలను అనుసరించిన వారి సంతృప్తి కోసం ఇవ్వబడింది. ఎందుకంటే ఆనాడు తిరస్కారులైన మక్కావాసులు విశ్వాసుల్ని పలు విధాలుగా హింసించసాగారు. ఆ హింసలను భరిస్తూ కూడా దైవవిశ్వాసంపై నిలకడగా ఉన్న ప్రజల హృదయాలకు సాంత్వన పరచటానికి అల్లాహ్ ఈ విషయాలను ప్రకటించాడు. మీరు ఈ కష్టాలను చూసి దిగ్భ్రాంతి చెందవలసిన అవసరం ఎంత మాత్రమూ లేదు. మీ కోసం దైవదూతలు ఇంకా దైవ సింహాసనం మోసే దైవదూతలు, దానిచుట్టూ ఉండే దైవ దూతలు అంటే ప్రత్యేకమైన దైవదూతలు మిమ్మల్ని క్షమించమనీ ఇంకా మీతోపాటు సజ్జనులైన మీ తల్లిదండ్రుల్ని, మీ భార్యా పిల్లల్ని, మీ సంతానాన్ని అందరినీ కలిపి స్వర్గంలో ప్రవేశింపజెయ్యమని సిఫారసు చేస్తారు. వారి సిఫారసును అల్లాహ్ అంగీకరించి అందరినీ కలిపి స్వర్గ ప్రవేశం కల్పించినట్లయితే అంతకంటే అదృష్టం మరొకటేముంటుంది? కనుక భార్యా పిల్లలకు, తల్లిదండ్రులు శిక్షణ గరపటం, దిశా నిర్దేశనం చెయ్యటం తప్పనిసరి. ఒక్కొక్కసారి కొన్ని విషయాలలో కఠినంగానూ, స్పష్టంగానూ వ్యవహరించవలసి ఉంటుంది. ఎందుకంటే మొట్టమొదట వారిని కలకాలం కాల్చివేస్తూ ఉండే నరకాగ్ని నుంచి రక్షించవలసి ఉంటుంది. భయభక్తులు అనేవి మనిషిని చెడు కార్యాలన్నింటి నుంచి కాపాడగలుగుతాయి. భయభక్తులు కల వారికి అల్లాహ్ ప్రసాదించే అనుగ్రహాల గురించి ఈ విధంగా ఖుర్‌ఆన్ గ్రంథంలో ప్రస్తావించటం జరిగింది :

భయభక్తులు కలవారు అక్కడ ఉద్యాన వనాలలో భోగ భాగ్యాలతో ఉంటారు. వారి ప్రభువు వారికి ఇచ్చే వాటిని హాయిగా అనుభవిస్తూ ఉంటారు. వారి ప్రభువు వారిని నరక శిక్ష నుండి రక్షించుకుంటాడు. వారితో ఇలా అనబడుతుంది: హాయిగా తినండి, త్రాగండి. మీరు చేస్తూ ఉండిన కర్మలకు ప్రతిఫలంగా. వారు వేయబడిన ఆసనాలపై దిండ్లకు ఆనుకుని ఎదురెదురుగా కూర్చొని ఉంటారు. మేము వారికి అందమైన కళ్ళు గల సుందరాంగులనిచ్చి వివాహం చేస్తాము. విశ్వాసుల సంతానం కూడా, విశ్వాసం విషయంలో వారి అడుగుజాడలలో నడిచి ఉంటే, వారి ఈ సంతానాన్ని కూడా మేము (స్వర్గంలో) వారితో కలుపుతాము. ఇంకా వారి కర్మలలో వారికి ఏ మాత్రం నష్టం కలుగజేయము. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానికి తాకట్టుగా న్నాడు. మేము వారు కోరిన విధంగా వారికి అన్ని రకాల పండ్లు, మాంసం పుష్కలంగా ఇస్తూ ఉంటాము. వారు ఒకరి నుండి ఒకరు మధుపాత్రలను అమితోత్సాహంతో అందుకుంటూ ఉంటారు. దానిని సేవించటం వల్ల ప్రేలాపనలూ ఉండవు, చెడు నడతా ఉండదు. వారి (సేవ) కొరకే ప్రత్యేకించబడిన, దాచబడిన ఆణిముత్యాల వంటి అందమైన బాలురు వారి సేవలో పరుగెడుతూ అటూఇటూ తిరుగుతూ ఉంటారు. వారు పరస్పరం ప్రపంచంలో జరిగిన పరిస్థితులను గురించి అడిగి తెలుసుకుంటారు. వారు ఇలా అంటారు: మేము మొదట మా కుటుంబం వారి మధ్య దేవునికి భయపడుతూ జీవితం గడిపేవారం. చివరకు అల్లాహ్ మాపై కనికరం చూపాడు. మమ్మల్ని తీవ్రమైన వడగాలి శిక్ష నుండి రక్షించాడు. మేము గత జీవితంలో ఆయననే వేడుకుంటూ ఉండేవారము. ఆయన నిజంగానే మహోపకారి, అనంత కరుణామయుడు. (52: 17-28)

మనిషికి ఏదైతే స్వర్గంలో లభిస్తుందో అది అతని కోరిక ప్రకారం, కష్టపడకుండా ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. అతను కోరినంత, అతను కోరినప్పుడు అతనికి ప్రసాదించబడుతుంది. అది అతనికి అవసరం రీత్యా కాదు అతని కోరిక రీత్యా ఇవ్వబడతూ ఉంటుంది.

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడని దైవప్రవక్త(స) సెలవిచ్చారు : నేను సజ్జనులైన నా దాసుల కోసం ఏవైతే సిద్ధం చేసి ఉన్నానో అవి ఎవరి కళ్ళూ ఎప్పుడూ చూడనటువంటివి. ఏ చెవులూ వాటి ప్రస్తావన కూడా విననటువంటివి. ఎవరి హృదయాలలో కూడా వాటి ఆలోచన కూడా రానటువంటివి. ఈ విషయాన్ని దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : వారి కర్మలకు ప్రతిఫలంగా, కళ్ళకు చలువ కలిగించే ఎటువంటి సామగ్రి వారి కొరకు దాచి పెట్టబడిందో ఆ సామగ్రిని గురించి ఏ ప్రాణికీ తెలియదు. (32: 18)




**- యండి. ఉస్మాన్ ఖాన్**

**భారత ఉపఖండ సాహితీ చరిత్రలో ఉర్దూ, ఫార్సీ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అతి కొద్ది మంది కవుల్లో అల్లామా డాక్టర్ ముహమ్మద్ ఇక్బాల్ మొదటివారు. ఆయన రాసిన 'సారే జహా సె అఛ్చా.. హిందూసితా హమారా..' జాతీయగీతం నేటికీ భారతీయుల హృదయాలను పరవశింపజేస్తూ, దేశప్రేమను ఉద్దీపింపజేస్తుంది. అల్లామా అని బిరుదాంకితుడైన డాక్టర్ ఇక్బాల్ ప్రఖ్యాత కవి, రచయిత, తత్వవేత్త, సమరయోధుడు, రాజకీయ నాయకుడు. అల్లామా అంటే మహా కవి /మహా పండితుడు అని అర్థం. 1877, నవంబర్ 9 వ తేదీన బ్రిటీష్ ఇండియాలోని సియాల్ కోట్‌లో జన్మించారు.**

తండ్రి షేఖ్ నూర్ ముహమ్మద్, చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగి. తరువాత ఆయన సొంత వ్యాపారం ప్రారంభించాడు. తల్లి ఇమామ్ బీబీ. తల్లిదండ్రులిద్దరూ చాలా ధర్మపరాయణులు. నిర్మల మనస్సు కలిగిన ధార్మిక వ్యక్తులు. అతి సాధారణ జీవితానికి అంకితమైనవారు. ఇక్బాల్ ఉర్దూ, ఫార్సీ భాషా సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవి. ఆధునిక తాత్విక ఆలోచనాపరుడు. డాక్టర్ ఇక్బాల్‌ను షాయిరె మష్రిఖ్ అని కూడా అంటారు. అంటే పాశ్చాత్య కవి అని అర్థం. ఆయన్ని ముఫక్కిరె పాకిస్తాన్ అనీ, హకీముల్ ఉమ్మత్ అని కూడా పిలుస్తారు. ఈరాన్, అఫ్ఘనిస్తాన్‌లలో లాహోరీ ఇక్బాల్‌గా ప్రసిద్ధి చెందారు. ఫార్సీ సాహిత్యంలో ఇక్బాల్ చేసిన కృషి బహుదా ప్రశంసనీయం. పాకిస్తాన్ ప్రభుత్వం ఆయన్ని జాతీయ కవిగా గుర్తించింది.

విభిన్న సాహితీ ప్రక్రియల్లో డాక్టర్ ఇక్బాల్ కవిత్వం, కథలు రాశారు. ఆయన మొదటి కవితా సంపుటి అస్రారె ఖుదీ 1915లో ఫార్సీ భాషలో వెలువడింది. ఇతర కవితా సంపుటాలలో రుమూజె బేఖుదీ, పయామె మష్రిఖ్, జబూరె ఆజం ఉన్నాయి. అలాగే ఆయన ప్రసిద్ధ ఉర్దూ రచనల్లో బాంగె దిరా, బాలె జిబ్రీల్, జర్బె కలీమ్, ఉర్మగానె హిజాజ్ తదితర గ్రంథాలు ప్రముఖమైనవి. షిక్వ, జవాబె షిక్వ కవితల రచన కూడా అత్యంత ప్రసిద్ధమైనది. లాహోర్ ప్రభుత్వ కళాశాల తత్వశాస్త్ర అధ్యాపకుడు సర్ థామస్ ఆర్నాల్డ్ బోధనల ప్రభావం డాక్టర్ ఇక్బాల్ పై చాలా ఉంది. ఆర్నాల్డ్ బోధనల ప్రభావంతోనే పశ్చిమ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయించుకున్న ఇక్బాల్ 1905 లో ఇంగ్లాండుకు వెళ్ళారు. కేంబ్రిడ్జ్‌లోని ట్రినిటీ కళాశాల నుండి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారు. 1906లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం లింకన్స్ ఇన్ నుండి బారిస్టర్ అయ్యారు. 1907లో డాక్టరేట్ చదవడానికి జర్మనీకి వెళ్లారు. 1908లో మ్యూనిచ్‌లోని లుడ్విగ్ మాక్సిమిలియన్ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టా పొందారు. ఫ్రెడరిక్ హోమెల్ మార్గదర్శకత్వంలో పని చేస్తూ, డాక్టర్ ఇక్బాల్ 1908 లో 'ది డెవలప్‌మెంట్ ఆఫ్ మెటాఫిజిక్స్ ఇన్ పర్షియా' పేరుతో తన డాక్టరేట్ థీసిస్‌ను ప్రచురించారు.

ఐరోపాలో చదువుతున్నప్పుడే ఫార్సీ భాషలో చిక్కని కవిత్వం రాయడం ప్రారంభించిన ఇక్బాల్, తన ఆలోచనల ధారను

సులభంగా ప్రతిబింబింపజేయడానికి కవిత్వమే సరైన మాధ్యమమని భావించారు. 1899లో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని పూర్తి చేసిన తర్వాత, ఓరియంటల్ కాలేజీలో అరబిక్ రీడర్‌గా వృత్తిని ప్రారంభించారు. లాహోర్ ప్రభుత్వ కళాశాలలో తత్వ శాస్త్రం బోధించడానికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు. 1905లో ఇంగ్లాండుకు వెళ్లే వరకు అక్కడే పనిచేశారు. 1908లో ఇంగ్లండ్ నుండి తిరిగి వచ్చి మళ్లీ అదే కళాశాలలో తత్వశాస్త్రం, ఆంగ్ల సాహిత్య ప్రొఫెసర్‌గా చేరారు. ఫ్రెడరిక్ నీట్జే, హెన్రీ బెర్గ్ సన్, గోథే వంటి పాశ్చాత్య తత్వవేత్తల ప్రభావం కూడా ఇక్బాల్ పై అమితంగా ఉంది. మౌలానా రూమీ కవిత్వం, తత్వశాస్త్రం ఇక్బాల్ మనస్సుపై లోతైన ప్రభావాన్ని చూపాయి. చిన్నతనం నుండి ధార్మిక భావాలు కలిగిన ఇక్బాల్ ఇస్లాం అధ్యయనం, ఇస్లామీయ నాగరికత, సంస్కృతి, చరిత్ర, రాజకీయం తదితర అంశాలపై దృష్టిపెట్టారు. రాజకీయ ఉద్యమంలో ప్రవేశించి, ముస్లిం లీగ్‌లో క్రియాశీలక పాత్ర పోషించారు. మౌలానా మొహమ్మద్ అలీ, ముహమ్మద్ అలీ జిన్నా వంటి ముస్లిం రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉన్నారు. జిన్నా నేతృత్వంలోని కాంగ్రెస్ ముస్లిం నాయకుల నుండి సైద్ధాంతిక విభేదాల వల్ల వేరుబడిన తరువాత, 1920లలో లీగ్‌ను పీడించిన వర్గ విభేదాల కారణంగా ముస్లిం లీగ్ రాజకీయ నాయకుల పట్ల కూడా ఇక్బాల్ నిరాశకు గురయ్యారు. ముహమ్మద్ షఫీ, ఫజ్లుర్రహమాన్ వంటి నేతల పట్ల ఉన్న భ్రమలు తొలగిపొయ్యాయి. డాక్టర్ ఇక్బాల్ బ్రిటిష్ ఇండియాలోని ముస్లింల చారిత్రక, రాజకీయ, ధార్మిక, సాంస్కృతిక పత్రికకు మొదటి పోషకుడు. 1935లో డాక్టర్ ఇక్బాల్ సూచన మేరకు, సయ్యద్ నజీర్ నియాజీ, డాక్టర్ ఇక్బాల్ రచించిన 'తులూయె ఇస్లాం' మకుటంతో ఒక పత్రికను ప్రారంభించారు. ఈ జర్నల్ మొదటి ఎడిషన్‌ను నియాజీ ఇక్బాల్‌కు అంకితమిచ్చారు.

పాకిస్తాన్ ఉద్యమంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషించింది. డాక్టర్ ఇక్బాల్ తన ఉర్దూ, ఫార్సీ రచనలతో పాటు, ఆంగ్లంలో 'ది డెవలప్‌మెంట్ ఆఫ్ మెటాఫిజిక్స్ ఇన్ పర్షియా', 'ది రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ రిలీజియస్ థాట్ ఇన్ ఇస్లాం' అనే అంశాలపై రెండు గ్రంథాలు, అనేక పత్రాలు వెలువరించారు. వీటిలో పర్షియన్ భావజాలం, ఇస్లామిక్ సూఫీయిజం గురించి తన ఆలోచనలను వెల్లడించారు. తత్వశాస్త్రం, దైవం, ప్రార్థన, దాని అర్థం, మానవ ఆత్మ, ముస్లింల సంస్కృతి, అలాగే ఇతర రాజకీయ, సామాజిక, మతపరమైన సమస్యలను కూడా చర్చించారు. పాశ్చాత్య ప్రపంచం పట్ల డాక్టర్ ఇక్బాల్ అభిప్రాయాలను యునైటెడ్ స్టేట్స్ సుప్రీం కోర్ట్ అసోసియేట్ జస్టిస్ విలియం ఓ డగ్లస్ సహా అనేక మంది ప్రముఖులు మెచ్చుకున్నారు. ఇక్బాల్ నమ్మకాలు, ఆదర్శాలు సార్వకాలిక సర్వజనామోదం కలిగి ఉన్నాయని కితాబునిచ్చారు. ఖచ్చితత్వానికి, నిజాయితీకి డాక్టర్ ఇక్బాల్ మారుపేరు. నిష్క్రియాత్మకతను ఖండించడం, అసమానత, వివక్ష, పీడన, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన తెలిపే ధర్మాగ్రహ నిరసన, ఆశావాద జీవితం పట్ల స్పష్టమైన వైఖరి, ప్రపంచంలో మానవుడి లక్ష్యం–, ఒక్క మాటలో చెప్పాలంటే, మానవతావాదం, ప్రజాస్వామ్యం, శాంతి, సామరస్యం, ప్రజల మధ్య స్నేహం సౌహార్థతలు తదితర అనేక సుగుణాలకు ఆయన నిలువెత్తు చిరునామా. ఇంతటి గొప్ప మనిషి, మహాకవి, పండితుడు, డాక్టర్ అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ 1938, ఏప్రిల్ 21 న తీవ్రమైన గొంతు ఇన్ఫెక్షన్ కారణంగా తుదిశ్వాస విడిచారు. మంచికీ, మానవతకు, మైత్రీ బంధానికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన అల్లామా ఇక్బాల్‌ను తన జన్మ దినం సందర్భంగానైనా గుర్తుచేసుకోవడం, 'సారే జహాసె అఛ్ఛా.. హిందూ సితాహమారా..' అని ఆ మహనీయుని దేశభక్తి గీతాన్ని గుండెల నిండుగా పాడుకోవడం మనందరి కర్తవ్యం. ✤


**చందాదారులకు విజ్ఞప్తి**

**చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.**

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి 9704317015**

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
Hyderabad- 500 002, Telangana

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**

# సెల్‌ఫోన్, ఇంటర్నెట్ ఉచ్చులో పిల్లలు



**ముహమ్మద్ గౌస్ ఖాన్**

**పిల్లలు చాలా అమాయకులు, ఎవరికీ హాని తలపెట్టరు, సౌమ్యులు. కానీ, సెల్ ఫోన్లు పిల్లలను మారుస్తున్నాయి. మొబైల్ ఫోన్ వ్యసనం నుండి మీ పిల్లలను రక్షించండి. ఇది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, పిల్లల సంక్షేమం కోరే వ్యక్తులందరి సమిష్టి బాధ్యత. ఇలా చేయకపోతే పిల్లలు నేరాలు చేయడం మొదలుపెడతారు. దానికి బాధ్యులు పెద్దలే అవుతారు.**

**నేడు మనిషికి** మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ తప్పనిసరి. వీటి వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికినీ అనర్థాలు, నష్టాలు కూడా లేకపోలేదు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఈ వ్యాసాన్ని ఒకసారి తప్పనిసరిగా చదవాలి. నేడు ప్రతి ఒక్కరూ క్రమేణా టెక్నాలజీకి బానిసలవుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మొబైల్‌ను వాడుతున్నారు. అందులోనే ఆనందాన్ని పొందుతున్నారు. అశ్లీల వెబ్‌సైట్‌లను చూస్తున్నారు. యువకులకు గాని లేదా పెద్దలకు గాని ఎవరికీ ఇది తప్పుగా అనిపించడం లేదు. వారు దాన్ని అవమానకరంగా భావించడం లేదు. చాలా మంది ఖాళీ సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపకుండా ఆన్‌లైన్‌లో చాటింగ్ చేయడంలో లీనమవుతున్నారు. అపరిచితులతో స్నేహాలకు అర్రులు చాస్తున్నారు. ఫలితంగా కష్టాలను కొని తెచ్చుకుంటున్నారు. పోటీ ప్రపంచంలో చదువును కష్టంగా భావించి వినోదం కోసం ఫోన్లకు అలవాటు పడిపోతున్నారు. ఒంటరి పిల్లలకు సరైన మార్గదర్శనం లేకపోవడంతో సోషల్ మీడియాకు అతుక్కుపోయి ఆనందం పొందడానికి ప్రయత్నిస్తారు. దీనివల్ల మానసిక కల్లోలం, డిప్రెషన్ లోకి వెళ్ళి బాధపడాల్సి వస్తుందని గ్రహించలేకపోతున్నారు. ఆన్‌లైన్‌లో ఏర్పడిన తప్పుడు సాంగత్యాలు, కపట స్నేహాలకు బలైపోతున్నారు. ఇంటర్నెట్ వల్ల ఆన్‌లైన్ ప్రపంచంలో మునిగి పోవడం వల్ల, పిల్లల ఆలోచనలు, ప్రవర్తనలో ఎనలేని మార్పులు సంభవిస్తున్నాయి. ఉదాహరణగా, ఈ మధ్యకాలంలో విద్యార్థులు చేసిన అనేక హింసాత్మక సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయి.

సెప్టెంబర్ 29, 2022న, ఢిల్లీలోని ఒక పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆన్‌లైన్‌లో కత్తిని కొనుగోలు చేసి ఒక పథకం ప్రకారం తమ సహ విద్యార్థులలో ఒకరిని హత్య చేశారు. *(టైమ్స్ ఆఫ్ ఇండియా)*

సెప్టెంబరు 19, 2022న, ఢిల్లీలోని సేలంపూర్ ప్రాంతంలో జరిగిన ఒక భయంకరమైన సంఘటన అందరి హృదయాలను విస్మయానికి గురిచేసింది. పదేళ్ల బాలుడిపై కేవలం పది పన్నెండేళ్ల మధ్య వయస్సు గల ముగ్గురు అబ్బాయిలు దాడి చేశారు. దుర్భాషలాడారు. ఇటుక లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. తరువాత, ఈ అమాయక బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ( బాలుడి మరణానికి కారణమైన ముగ్గురిలో మరణించిన బాలుడి దగ్గరి సోదరుడు కూడా ఉన్నాడు) *(హిందూస్థాన్ టైమ్స్)*.

## అసలేం జరుగుతోంది?

గత కొన్ని సంవత్సరాలుగా, విద్యావ్యవస్థలో పెను మార్పులు సంభవించాయి. కరోనా మహమ్మారి సమయంలో, దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడ్డాయి. తత్కారణంగా పిల్లలు ఇళ్లకే పరిమితమై, సామాజిక జీవితానికి దూరమైపోయారు. ఆన్‌లైన్ విద్యా విధానానికి రెక్కలు వచ్చేసాయి. దాంతో ఫోన్‌ల వాడకం విపరీతంగా పెరిగి పోయింది. అప్పటి వరకు పెద్దల చేతుల్లో ఉండే ఫోన్‌లు కరోనా కాలంలో ఆన్‌లైన్ తరగతుల మూలంగా పిల్లల చేతుల్లోకి రావడం మొదలైంది. అప్పటి నుంచి పిల్లలు విద్యపై దృష్టి తగ్గి సెల్‌ఫోన్ గేమ్స్‌లో పడిపోయి ఫోన్‌లకు బానిలయిపోతున్నారు.

2014వ సంవత్సరంలో కొన్ని వాణిజ్య వ్యవస్థలు చౌకైన మొబైల్ డేటా ప్లాన్‌లను ప్రారంభించిన తర్వాత, ప్రతి చిన్నారి చేతిలోకి సెల్‌ఫోన్లు వచ్చాయి. సెల్‌ఫోన్ వాడుతున్న పిల్లలను చూసి అమాయక తల్లిదండ్రులు "అబ్బో! మన పిల్లవాడి దగ్గర ఎంత టెక్నాలజీ ఉంది" అని మురిసిపోతున్నారు. ప్రారంభంలో, ఆన్‌లైన్ విద్య తల్లిదండ్రులతో పాటు చాలా మందికి ఆకర్షణీయంగా, అధునాత

నంగా అనిపించింది. క్రమేణా సెల్‌ఫోన్‌ల వల్ల జరిగే ప్రమాదాలను తల్లిదండ్రులు గ్రహించగలుగుతున్నారు.

మొబైల్ ఫోన్లు సమాజానికి పెనుముప్పుగా మారుతున్నాయి. నేడు చిన్న పిల్లలు సయితం మొబైల్‌ఫోన్‌లు, ఇంటర్నెట్‌ని వాడుతున్నారు. సమాజంలోని నైతిక విలువలు ధ్వంసం అవుతున్నాయి. సెల్‌ఫోన్ అలవాటు వల్ల పిల్లలు తమ బాధ్యతను మరచిపోతున్నారు. నగ్నత్వం, అశ్లీల చిత్రాలు, హింసాత్మక వీడియోలు మరియు సమయాన్ని వృథా చేసే ఆటలు నైతిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ గ్రూపులను క్రియేట్ చేయడం ద్వారా పిల్లలు ఒకరి నొకరు దూషించుకోవడం వంటి చెడు పనుల్లో తమ సమయాన్ని వృథా చేసుకోవడం చేస్తున్నారు. కొట్లాట, హత్యలు, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం, మద్యపానం, సిగరెట్, హుక్కా, తదితర డ్రగ్స్ వాడకంలో ఇంటర్నెట్ పాత్ర చాలా ముఖ్యమనే చెప్పవచ్చు. ఇప్పటికే లక్షలాది మంది పిల్లలు ఈ దురలవాట్ల బారిన పడ్డారు. వారిని మానసిక నిపుణులు కూడా పూర్తి చికిత్స చేయలేక పోతున్నారు.

తమ పిల్లలు చాలా అమాయకులని కొంతమంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. అది ఏ మాత్రం నిజం కాదు. నేటి మన రాజకీయ నాయకులకు విద్యార్థుల సంగతే పట్టదు. పిల్లల మొబైల్ ఫోన్ల వాడకం వలన సెల్‌ఫోన్, సాఫ్ట్‌వేర్ కంపెనీలు మిలియన్ డాలర్ల వ్యాపారాన్ని సాగిస్తున్నాయి. సెల్‌ఫోన్లు, హార్డ్‌వేర్, డేటా ప్లాన్‌లను మినహాయిస్తే, ఆన్‌లైన్ గేమింగ్ వ్యాపారం మాత్రమే బిలియన్ డాలర్లకు పైగా ఉంది. పిల్లలు మొబైల్ ఫోన్లు వాడటం మానేస్తే, ఈ వ్యాపారమంతా కుప్పకూలుతుంది. యువత జీవితాన్ని ఈ విధ్వంసం నుండి రక్షించడానికి మనం ఈ విషయాలను తీవ్రంగా పరిగణించాలి. ప్రజా ఉద్యమాలు, ప్రచారాలు నిర్వహించాలి. యువతే దేశ భవిష్యత్తు. వారు క్షేమంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుంది.

పిల్లలకు సెల్‌ఫోన్లు ఎందుకు ఇవ్వకూడదు? టెక్నాలజీ నుండి పిల్లలను ఎలా దూరం చెయ్యగలం? పిల్లలు సెల్‌ఫోన్లు వాడకుండా ఎలా ఉంచగలం? అని కొందరు సందేహపడవచ్చు.

మీ పిల్లలను సాంకేతికతకు దూరంగా ఉంచి, రాతి యుగానికి తీసుకెళ్లమని అనడంలేదు. టెక్నాలజీ మనకు బానిస అవ్వాలి. అంతేకాని మనం టెక్నాలజీకి బానిసలుగా మారకూడదు. ఇంట్లో, పాఠశాలలలో డెస్క్‌టాప్‌లపై చైల్డ్ సేఫ్టీ లాక్‌లను ఇన్‌స్టాల్ చేయండి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పిల్లలకు అవసరమైన సమాచారాన్ని ఇంటర్నెట్ ద్వారా పొందే సౌలభ్యాన్ని కలుగజేయండి. డెస్క్‌టాప్‌కు బదులుగా సెల్‌ఫోన్‌లను వారికి అందజేస్తే, వారు తమ దుప్పట్లలో, స్నానాల గదిలో లేదా ఎక్కడో తలుపులు మూసి చూసే అశ్లీలం నుండి వారిని ఆపేదెవరు? అలాగే ఆన్‌లైన్ గేమ్‌లు కూడా పిల్లలను హింసకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే లక్షలాది మంది చిన్నారులు ఈ ఊబిలో మునిగిపోయారు. మీ పిల్లలను రక్షించండి.

**సెల్‌ఫోన్‌ల నుండి వచ్చే నీలి కాంతి కారణంగా లక్షలాది మంది పిల్లలు తమ దృష్టిని పాక్షికంగా లేదా పూర్తిగా కోల్పోయే అవకాశం ఉంది. సెల్‌ఫోన్‌లలో వీడియో గేమ్‌లు ఆడటం వల్ల గేమర్స్ థంబ్, ట్రిగ్గర్ ఫింగర్, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, టెన్నిస్ ఎల్బో, షోల్డర్ డ్రాప్ సిండ్రోమ్, హెడ్ డ్రాప్ సిండ్రోమ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉంది.**

సెల్ ఫోను వ్యసనం లక్షలాది మంది పిల్లల మెదడులను దెబ్బతీస్తోంది. ఫోన్‌లను విపరీతంగా వాడే పిల్లలు మానసిక రుగ్మతలకు బలైపోతున్నారన్న విషయాన్ని మనం గమనించాలి.

సెల్‌ఫోన్‌ల నుండి వచ్చే నీలి కాంతి కారణంగా లక్షలాది మంది పిల్లలు తమ దృష్టిని పాక్షికంగా లేదా పూర్తిగా కోల్పోయే అవకాశం ఉంది. సెల్‌ఫోన్‌లలో వీడియో గేమ్‌లు ఆడటం వల్ల గేమర్స్ థంబ్, ట్రిగ్గర్ ఫింగర్, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, టెన్నిస్ ఎల్బో, షోల్డర్ డ్రాప్ సిండ్రోమ్, హెడ్ డ్రాప్ సిండ్రోమ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. మొబైల్ ఫోన్లు పిల్లల చేతిలో పెట్టడమంటే టైమ్ బాంబ్ పెట్టడం కంటే తక్కువేమి కాదు. ఇది అక్షర సత్యం.

ఇంటర్నెట్, సోషల్ మీడియాల ద్వారా చెడు పిల్లలలో ప్రాణాం తక అంటు వ్యాధిలా వేగంగా చొచ్చుకొని పోతుంది. కానీ మనం, మన పిల్లలు చాలా ఉత్తములని అనుకుంటున్నాం. అలా నమ్మకం కలిగి ఉండడంలో తప్పులేదు. కానీ, ఆన్‌లైన్ ప్రపంచంలో చెడు, అశ్లీలతల సునామీ నుండి తమను తాము రక్షించుకునే సామర్థ్యం, స్వీయ నియంత్రణ మన పిల్లలకు ఉందా? తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి? మీ పిల్లలు మొబైల్‌లో ఏమి చూస్తున్నారో, ఏమి చేస్తున్నారో మీరెప్పుడైనా దృష్టి పెట్టారా? మీకు మీ పిల్లలపై అంత విశ్వాసం ఉంటే, వారి Facebook,WhatsApp, Instagram, Skype, Snapchat, ఈ మెయిల్ ఖాతాలను తరచూ పరిశీలిస్తూ ఉండండి. అప్పుడు మీకు మీ పిల్లల మంచీ, చెడులు తెలిసివస్తాయి.

దేశంలో ప్రతిరోజూ ఉచిత మొబైల్ డేటాలో అశ్లీల వీడియోలను చూస్తున్న వారి సగటు సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు సర్వేలు చెబు తున్నాయి. ఇందులో 21 శాతం పురుషులు కాగా, 47 శాతం మహిళలు, పిల్లలు ఉన్నారు. ప్రతి 22 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతోంది. 99.1% రేప్ కేసులు తెర వెనుకే ఉండిపోతున్నాయి (One India.com).

పిల్లలు చాలా అమాయకులు, ఎవరికీ హాని తలపెట్టరు, సౌమ్యులు. కానీ, సెల్ ఫోన్లు పిల్లలను మారుస్తున్నాయి. మొబైల్ ఫోన్ వ్యసనం నుండి మీ పిల్లలను రక్షించండి. ఇది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సంక్షేమం కోరే వ్యక్తులందరి సమిష్టి బాధ్యత. ఇలా చేయకపోతే పిల్లలు నేరాలు చేయడం మొదలుపెడతారు. దానికి బాధ్యులు పెద్దలే అవుతారు. ✤

# మహిళా మనోగతం మగ మారాజులకు వినిపించేనా?

- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమరీ



**సమాజంలో** భార్యాభర్తల బంధం అత్యంత పవిత్రమైనది. నిజానికి ఇదే అసలు సృష్టికి మూలం. ఈ బంధం ద్వారానే దైవం మానవ జాతిని ఉనికి లోకి తీసుకువచ్చాడు. అందుకే దీనికి ఇంత పవిత్రత, ప్రత్యేకత. ఈ బంధం పటిష్టంగా, గౌరవప్రదంగా ఉంటేనే మానవ జాతి విజయ పథంలో సాగుతుంది. సమాజ నిర్మాణంలో భార్యాభర్తలిద్దరి పాత్రా కీలకమైనదే. భార్యాభర్తల మధ్య అవగాహన, ప్రేమానుబంధాల ద్వారానే మంచి కుటుంబాలు ఉనికిలోకి వస్తాయి. వారిద్దరి సంసారిక జీవితం, దాని నియమాలు, బాధ్యతలు సరిగా అవగాహన చేసుకుంటేనే ఉత్తమ ఫలితాల్ని సాధించడానికి వీలవుతుంది. ఆలుమగల మధ్య ఈ విధమైన అవగాహన, పరస్పర ప్రేమానురాగాలు లోపించడం వల్లనే ఈనాడు కుటుంబాల్లో శాంతి కరవైపోతోంది.

కుటుంబ జీవితంలో శాంతి కొరవడితే, అది సత్సమాజ నిర్మాణానికి అవరోధంగా పరిణమిస్తుంది. అందుకని భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఎవరి పరిధుల్లో వారు తమ తమ బాధ్యతల్ని నెరవేర్చాలి. స్వేచ్ఛ పేరుతో స్త్రీలు తమ పరిధుల్ని అతిక్రమించకూడదు. అలాగే పురుషులు భార్యలపై పెత్తనం చలాయించకూడదు. సహధర్మచారిణితో సత్ప్రవర్తనతో కూడిన జీవితం గడపాలి. ఆమె హక్కులను విశాల హృదయంతో గౌరవించాలి. ఎందుకంటే, "వారితో సత్ప్రవర్తనతో సంసారం చేయండి" (నిసా) అని దైవం ప్రబోధించాడు.

భార్య పట్ల సౌమనస్యంతో, ప్రేమాభిమానాలతో మెలగాలి. ముహమ్మద్ (స) ప్రవక్త ఇలా ప్రవచించారు: "తమ నడవడికతో అందరి కంటే ఉత్తములైనవారే విశ్వాసంలో పరిపూర్ణులు. తమ భార్యల పట్ల అత్యంత మంచిగా మెలిగేవారే అందరిలో మంచి నడవడిక కలవారు"(తిర్మిజీ). ఒక మనిషి నైతిక ప్రవర్తనను, అతని మంచితనాన్ని గ్రహించడానికి అసలైన గీటురాయి అతడి గృహ జీవితమే.

స్వేచ్ఛగా ఉండే గృహజీవితంలోనే మానసిక, నైతిక, ఆర్థిక సంబంధమైన ప్రతి అంశం ముందుకు వస్తుంది. కుటుంబం పట్ల ఔదార్యం, ప్రేమ, దయ కలిగి, కుటుంబానికి మానసిక తృప్తిని, ప్రశాంతతను కలిగిస్తూ ప్రేమాభిమానాలతో ప్రవర్తించినప్పుడే ఒక మనిషి విశ్వాసంలో పరిపూర్ణుడవుతాడు.

ప్రతి మనిషిలో ఏదో ఒక బలహీనత ఉంటుంది. స్త్రీలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. అందుకని చిన్నచిన్న విషయాలను రాద్ధాంతం చేయకూడదు. భార్యలో ఏదైనా చిన్నాచితకా లోపం, బలహీనత కానవస్తే దానికే మూతి ముడుచుకోకూడదు. ఓర్పు వహించాలి. ఆమెలోని మరో మంచి గుణాన్ని గుర్తించి ఔదార్యం ప్రదర్శించాలి.

చిన్నచిన్న విషయాలకే మనసు పాడుచేసుకుంటే కుటుంబాల్లో దాంపత్య సుఖసంతోషాలు కనుమరుగైపోతాయి. అందుకే ముఖ్యంగా స్త్రీల వ్యక్తిత్వాన్ని గుర్తించాలి. అన్ని విషయాల్లోనూ పరస్పర అవగాహన అత్యంత అవసరం. ఈ విధంగా భార్యాభర్తలు ఒకరి హక్కుల్ని ఒకరు గుర్తించి, గౌరవించుకుంటే దైవం, దైవప్రవక్త హితవుల వెలుగులో జీవితం గడిపితే ఇహంలో, పరంలో సాఫల్యవంతమైన జీవితం పొందవచ్చు.

"నా భార్య ఎప్పుడూ చిరాకు పడుతూ ఉంటుంది.. అస్తమానమూ తప్పులు వెదుకుతూ ఉంటుంది.. అసహనం, విసుగు ప్రకటిస్తూ ఉంటుంది..." అని చాలామంది భర్తలు అభిప్రాయపడుతూ ఉంటారు..

కానీ భార్య ఎందుకలా విసుక్కుంటుందో, దానికి కారణాలేమిటో ఆలోచించే భర్తలెంతమంది?

చాలా వరకూ భర్తలు, తమ ఇంటిని ఒక హోటల్ రూంలా అనుకుంటారు... ఇంటిని చక్కదిద్దుకోవడం, పిల్లలను తయారు చేసి స్కూల్‌కి పంపడం, ఇంటికి కావాల్సిన సరుకులు తేవడం మొదలైనవన్నీ భార్య బాధ్యతే అని, వాటి పట్ల తమకేమీ సంబంధం లేదనే అనుకుంటారు...

కానీ ఉదయం లేచినప్పటినుంచీ రాత్రి పడుకునే వరకూ ప్రతీ నిమిషం పనిలో మునిగిపోయి శరీరమూ, మనస్సూ అలసిపోయిన భార్యకి తన అలసటా చిరాకూ కోపంగా మారి బయటకు రావడం సహజమే కదా?

ఇంటి వ్యవహారాల పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా నెల తిరగ్గానే జీతం తెచ్చి భార్య చేతిలో పెట్టగానే తన వంతు కర్తవ్యం అయిపోయిందనుకుంటాడు భర్త... ఇంటికి సంబంధించిన అన్ని పనులనూ తనపై వదిలేసి హాయిగా ఉండిపోయే భర్తను దబాయించడంలో తప్పేమిటో!!

భార్యల కోపం చిరాకులకు మరో కారణం కూడా ఉంది... అదేమిటంటే "భర్త ప్రేమలో లోటు".

భార్య తన భర్తను ప్రేమించినంతగా భర్త తనను ప్రేమించడం లేదని సాధారణంగా చాలా మంది స్త్రీలు భావిస్తుంటారు. దీనికి మినహాయింపులు ఉంటే ఉండవచ్చు... కానీ చాలామంది మగవాళ్ళు యాంత్రికంగా ఆలోచిస్తారు...

భార్య నలతగా ఉండి పడుకుంటే "ఇదేమిటి, సాయంత్రం దీపాలు పెట్టేవేళ ఇలా అసహ్యంగా పడుకున్నావ్?" అని చీదరించుకోకుండా "ఏమిటి అలా పడుకున్నావ్? నలతగా ఉందా? తలనొప్పా? జ్వరమా? ఏదైనా మాత్ర తెచ్చి ఇవ్వనా?" అని ప్రేమగా పలకరించండి.. ఆవిడ సంతోషిస్తుంది.. ఎందుకంటే తను ఎదురు చూసేది కూడా అలాంటి ప్రేమపూరితమైన పలకరింపుల కోసమే... మహిళల మనోగతం పురుషులు అర్థం చేసుకోవాలి.

# కవనంలో ముస్లిం మహిళల కృషి శ్లాఘనీయం

## - 'ధిక్కారం' పుస్తకావిష్కరణ సభలో ప్రముఖుల అభిప్రాయాలు






**ప్రకాశం** జిల్లా మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో నవంబర్ 6న జరిగిన సమావేశంలో దేశ వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కవయిత్రి తహసీన్ హుమైర్వీ తన భావాజాలాన్ని కవిత్వం రూపంలో వ్రాసిన పుస్తకం "ధిక్కారం"ను ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవయిత్రి పుస్తకంలో ఎక్కడా రాజీలేని పదాలను వాడుతూ చాలా గొప్పగా రాశారని అభినందించారు. ప్రపంచంలో భావ స్వేచ్ఛ భారతదేశంలోనే ఎక్కువగా ఉందని చెప్పారు. రచయిత్రి తన భావ వ్యక్తీకరణ చేసే విధానం చాలా బాగుందని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ రాహుల్ గారు మాట్లాడుతూ కవయిత్రి తహ్సీను అన్ని రంగాలను అన్వయిస్తూ తన మనస్సులోని విషయాలను ఉన్నది ఉన్నట్లుగా తెలపడం గొప్ప విషయం అన్నారు. ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కరీముల్లా మాట్లాడుతూ నేడు ముస్లింలపై అనేక విధాలుగా మతోన్మాదులు మత సామరస్యాన్ని దెబ్బ తీసేలా చేస్తున్న కుట్రలను భారతీయులు తిప్పికొట్టాలని అన్నారు. అటువంటి వారికి కవయిత్రి పుస్తక రూపమే సమాధానం అని అభినందించారు. నేటి మేటి కవులు, విమర్శకులు కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ పురుషులకు సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందున్నారని కవయిత్రి నిరూపించారన్నారు. కవి అన్నపురెడ్డి వీరారెడ్డి గారు మాట్లాడుతూ నేటి దేశ పరిస్థితులకు నిలువుటద్దం 'ధిక్కారం' అని కొనియాడారు. పఠాన్ రసూల్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ సభలో ఇంకా అనేకమంది సాహితీపరులు ప్రసంగించారు.

**- అబ్దుల్ రజాక్**

**ఎం.పి.జె స్టేట్ జనరల్ సెక్రెటరీ, ఏ.పీ.**

- సమీ ఉజ్జమా

# విజయానికి నాంది

## నా ప్రియ సోదరి, సోదరుడా!

చివరి శ్వాస వరకూ దైవ నియమావళికి కట్టుబడి జీవితం గడిపితేనే పరలోక జీవితంలో విజయం, ముక్తి మోక్షాలు సాధ్యమని ఇప్పటి వరకూ వచ్చిన శీర్షికల ద్వారా మీ అందరికీ బోధపడి ఉంటుంది. దేవుడు నిర్ణయించిన ఆ విధానమే సాధారణ భాషలో ధర్మం అని అంటారు. మనిషి ఈ పుడమిపై కాలు మోపినప్పటి నుండి నేటిదాకా మనిషి ఎన్నో మతాలు సృష్టించాడు. కానీ మనిషి ఏ మతాన్ని అనుసరించాలి? ఏ మత బోధనలను ఆచరించాలి? అన్నదే ప్రశ్న. ఈ ధర్మాలన్నింటిలో సృష్టికర్తకు ఇష్టమైన, ఆయన ఆమోదించిన ధర్మం ఏది? దాన్ని అన్వేషించి, తెలుసుకోవడమే మన వ్యక్తిగత బాధ్యత.

నా ప్రియ సోదరి, సోదరుడా! కాస్తంత మనసుపెట్టి యోచించండి. ఇది జీవన్మరణాల ప్రశ్న. కోట్లాది సంవత్సరాల ఆయుష్షుండే జీవిత జయాపజయాల ప్రశ్న. ఉదాహరణకు మనం రోగానికి గురైతే, దానికి సంబంధించిన ఔషధం వేరే మతానికి చెందిన వారి దగ్గర ఉంటే మనం దాన్ని వాడకుండా వదిలేస్తామా?

దేవుడైతే ముందు నుంచీ మనిషి మనుగడకు ఒకే ఒక్క జీవన విధానాన్ని చూపించాడు. తన ప్రవక్తల, దైవగ్రంథాల ద్వారా ఈ జీవన విధానాన్ని పరిచయం చేశాడు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలు దైవగ్రంథ బోధనల్లో మార్పులు చేర్పులు చేసి తనకు అనుకూలంగా మార్చుకున్నారు. కొత్త కొత్త మతాలను సృష్టించుకున్నారు. తాను ఏ మతంలో పుట్టానో అదే మతాన్ని అనుసరించాలని భావించి గుడ్డిగా నమ్ముతున్నారు. ఈ సృష్టి ఆరంభం నుంచి ప్రళయం సంభవించే వరకూ ఒకే ఒక్క ధర్మం ఉంటుంది. అదే మనిషి జీవన విధానంగా దైవం నిర్ణయించాడు. దాన్ని గుర్తించి, స్వీకరించి, ఆచరించడమే అనివార్యం. దైవ గ్రంథం ద్వారా ఆ దైవ ధర్మం వాస్తవికతను తెలుసుకుందాం.

ప్రారంభంలో మానవులంతా ఒకే మార్గం అనుసరించారు (కాని తరువాత పరిస్థితులు మారాయి. అభిప్రాయభేదాలు ఉత్పన్నమయ్యాయి). అప్పుడు అల్లాహ్ ప్రవక్తలను పంపాడు. వారు సత్యమార్గంలో నడిచేవారికి శుభవార్తలు తెలిపేవారు. వక్రమార్గం అనుసరిస్తే దుష్ఫలితాలు కలుగుతాయని హెచ్చరిక చేసేవారు. సత్యం గురించి ప్రజలలో పొడచూపిన విభేదాలు పరిష్కరించటానికి వారితోపాటు పరమ సత్యం వున్న గ్రంథాన్ని కూడ పంపాడు- (ఈ అభిప్రాయ భేదాలు తలెత్తటానికి కారణం ప్రారంభంలో ప్రజలకు సత్యం తెలుపబడకపోవటం ఎంత మాత్రం కాదు) ఈ విభేదాలను సృష్టించినవారు సత్యజ్ఞానం ప్రసాదించ బడ్డవారే. స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడ వారు కేవలం ఒకరికొకరు అన్యాయం చేసుకునే ఉద్దేశ్యంతో అసలు సత్యాన్ని వదలి విభిన్న పద్ధతులను

సృష్టించుకున్నారు- అయితే ప్రవక్తలను విశ్వసించిన వారికి అల్లాహ్ తన అనుమతితో ప్రజలు వివాదపడిన సత్యాన్ని పొందేమార్గం చూపాడు. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు. (దివ్య ఖుర్‌ఆన్ 2:213)

ఈ లోకం ఉనికిలోకి వచ్చినప్పటినుండి ప్రతీ కాలంలోనూ, అన్ని జాతుల కోసం ఒక్కటే ధర్మాన్ని, సత్యమార్గం వైపు పిలవాలని ప్రవక్తలను పంపాడు దైవం. ఆయన ఆజ్ఞలు, ఆదేశాలకు అనుగుణంగా నడిచేందుకు దైవ గ్రంథాలను అవతరింపజేశాడు. కానీ కాలానుగుణంగా ప్రజలు ఈ దైవాదేశాలను తమకు అనుకూలంగా మార్పులు చేర్పులకు గురిచేశారు.

ఆయన నూహ్ ప్రవక్తకు ఆజ్ఞాపించిన ధర్మాన్నే నీకు కూడా నిర్ణయించాడు. దానినే (ముహమ్మద్ (సఅసమ్) ఇప్పుడు నీ వైపునకు మేము వహీ ద్వారా పంపాము. దానినే మేము ఇబ్రాహీమ్‌కు, మూసాకు, ఈసాకు బోధించాము. ఈ ధర్మాన్ని స్థాపించండి అనీ, దానిని గురించి విభేదాలకులోను కాకండి అనీ తాకీదు చేస్తూ. ఈ విషయమే ఈ బహుదైవారాధకులకు ఎంతో అసహనం కలిగించింది. దాని వైపునకే (ముహమ్మద్ (సఅసమ్) నీవు వారిని ఆహ్వానిస్తున్నావు. అల్లాహ్ తాను కోరిన వారిని తనవారుగా చేసుకుంటాడు. ఆయన తన వైపునకు మరలే వారికి మాత్రమే తన వైపునకు వచ్చే మార్గాన్ని చూపుతాడు. (దివ్య ఖుర్‌ఆన్ 42:13)

ఈ విశ్వంలోని అణువణువూ దైవ నియమావళికి కట్టుబడి ఉందని దైవ గ్రంథం సుస్పష్టం చేస్తోంది. విశ్వమంతా దైవ విధేయత పాటిస్తోంది. కానీ మనిషికి మాత్రం పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడింది. దైవాన్ని గుర్తించి, ప్రవక్తలను అనుసరించి, దైవ ధర్మానికి కట్టుబడి జీవిస్తే సృష్టి వ్యవస్థ అందులోని జీవరాశులతో సమన్వయం కుదురుతుంది. విజయం చేకూరుతుంది. దీనికి వ్యతిరేకంగా వేరే మార్గాన్ని ఎంచుకుంటే అది ముమ్మాటికీ దైవ ఆమోదయోగ్యం కాదు. పరలోక జీవితంలో వైఫల్యాన్ని చవిచూడాల్సి ఉంటుంది. ఇదే విషయాన్ని దైవ గ్రంథంలో చాలా స్పష్టంగా వివరణ ఉంది.

ఇక ఈ ప్రజలు అల్లాహ్‌కు విధేయత చూపే విధానాన్ని (అల్లాహ్ ధర్మాన్ని) వదలిపెట్టి, మరొక విధానాన్ని దేన్నయినా కోరుతున్నారా ఏమిటి? వాస్తవంగా భూమ్యాకాశాలలో ఉన్న సకల వస్తువులూ ఇష్టం ఉన్నా ఇష్టం లేకపోయినా అల్లాహ్ విధేయతకు కట్టుబడి ముస్లిములై ఉన్నాయి. ఆయన వైపునకే అంతా మరలిపోవలసి ఉంది. ప్రవక్తా! ఇలా అను : "మేము అల్లాహ్‌ను విశ్వసిస్తాము. మాపై అవతరింపజెయ్యబడిన హితోపదేశాన్ని విశ్వసిస్తాము. ఇంకా ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్‌హాఖు, యాఖూబు, యాఖూబు సంతానములపై అవతరించిన దానిని కూడ విశ్వసిస్తాము. ఇంకా మూసా, ఈసా, ఇతర ప్రవక్తలకు వారి ప్రభువు తరపు నుండి ఇవ్వబడిన ఉపదేశాలను కూడా విశ్వసిస్తాము. మేము వారి మధ్య విచక్షణ చెయ్యము. మేము అల్లాహ్ విధేయతకు కట్టుబడి (ముస్లిములుగా) ఉన్నాము." ఎవడైనా ఈ విధేయతా విధానాన్ని (ఇస్లామ్) కాక మరొక విధానాన్ని అవలంబించదలిస్తే, ఆ మార్గం ఎంతమాత్రం ఆమోదించబడదు. అతడు పరలోకంలో విఫలుడౌతాడు, నష్టపోతాడు. (దివ్య ఖుర్‌ఆన్ 3:83-85)

దైవ ప్రీతి, పరలోకంలో విజయం, ముక్తి మోక్షాలు సాధించాలంటే ఏ ప్రవక్తను, మరే మహనీయుడిని అనుసరించాలన్నది ప్రతీ ఒక్కరికీ తారసపడే ప్రశ్న. ప్రతీ ప్రవక్త చెప్పింది సత్యమే. ప్రవక్తలందరూ ఒక్కటే బోధించారు. కానీ కాలక్రమేణా ప్రవక్తల ప్రబోధనల్లో మార్పులు చేర్పులు చేసుకున్నారు. తమ సొంత మతాలను సృష్టించుకున్నారు. అందుకే దైవం ముహమ్మద్(స)ను చిట్టచివరి ప్రవక్తగా నియమించాడు. ఆయన ద్వారా ధర్మాన్ని పునరుజ్జీవింపజేశాడు. ఆది మానవుడి కాలంనుంచి ఉన్న ధర్మాన్నే ముహమ్మద్ ప్రవక్త ప్రచారం చేశారు. ఈ ధర్మాన్ని ఎలాంటి మార్పులు చేర్పులకు చేయకుండా అన్ని ఏర్పాట్లు చేశాడు. ప్రవక్తపై ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అవతరింపజేశాడు. ఇది చారిత్రక వాస్తవం. శతాబ్దాలుగా గడిచినప్పటికీ ఈ గ్రంథంలో ఒక్క అక్షరం కాదుగదా ఒక్క పొల్లు కూడా మారలేదు.

ముహమ్మద్ ప్రవక్త పరిచయం చేసింది కొత్తధర్మమేమీ కాదు. ఈ పుడమిపై ఆదిమానవుడు కాలుమోపినప్పటి ధర్మమే ఇది. ప్రళయం వరకూ ఈ ధర్మమే స్థిరంగా ఉంటుంది.

నా ప్రియ సోదరి, సోదరుడా! ఈ మాటలు మనస్ఫూర్తిగా చెబుతున్నాను.... జీవిత సవాళ్లను అర్థం చేసుకోవడం, వాటిని పరిష్కరించుకోవడం మన ప్రాథమిక అవసరం. అంతకు మించి మన బాధ్యత కూడాను. ఈ విషయంలో దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్, ముహమ్మద్ ప్రవక్త ఆదర్శాలు మీకు చక్కని పరిష్కారం చూపుతాయి. ఈ గ్రంథాన్ని మనసుపెట్టి అధ్యయనం చేయడం మన బాధ్యత. విజయవాక్కు, సత్యం, న్యాయమే మానవాళి అసలైన సంపద!

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

తఫ్హీముల్ ఖుర్ఆన్: మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది ఖుర్ఆన్ అవగాహనం: ఎస్.ఎమ్. మలిక్

54 ఆయత్‌లు

# 41. హా మీమ్ అస్ సజ్దా

మక్కా అవతరణ

3 – 4 ఇదొక గ్రంథం. దీని వచనాలు బాగా విడమర్చి వివరించబడ్డాయి. అరబీ భాషలోని ఖుర్ఆన్, జ్ఞానమున్న జనుల కొరకు, శుభవార్త నిచ్చేది, హెచ్చరిక చేసేది.[1] కాని వీరిలోని అనేకమంది దీనికి విముఖులయ్యారు, వారు (మాట) వినడం లేదు.

5 పైగా అంటారు, "ఏ విషయం వైపునకు నీవు మమ్మల్ని పిలుస్తున్నావో దానికిగాను మా హృదయాలకు తెరలు కప్పుకున్నాయి,[2] మా చెవులు చెవిటివయిపోయాయి, మరి మాకూ నీకూ మధ్యన ఒక తెర అడ్డు పడింది.[3] నీవు నీ పని కానివ్వు, మేము మా పని చేసుకుపోతాము."[4]

6 ప్రవక్తా వీరికి చెప్పు, నేనయితే ఒక నరుణ్ణి మాత్రమే, మీ వంటివాణ్ణే.[5] నాకు 'వహీ' ద్వారా తెలుప బడుతూ ఉంటుంది, మీ దేవుడయితే ఒకే ఒక్క దేవుడు, కనుక మీరు నేరుగా ఆయన దిశనే అవలంబించండి, ఆయన్నే క్షమాపణ వేడుకోండి అని. బహుదైవారాధకులకు వినాశం తప్పదు.

(1వ పాదసూచిక గత సంచిక తరువాయి)

నాల్గవ విషయం, ఇది అరబీ భాషలోని ఖుర్ఆన్. భావమేమి టంటే, ఒకవేళ ఈ ఖుర్ఆన్ మరే అరబ్బేతర భాషలోనయినా వచ్చి ఉంటే అరేబియావాసులు, దైవం తన గ్రంథం పంపిన భాషను మేమసలు ఎరుగమే ఎరుగము అనే సాకు చెప్పగలిగే వారు. కాని ఇదయితే స్వయంగా వారి భాషలోనే ఉంది. దీన్ని అర్థం చేసుకోలేమన్న సాకు వారు చెప్పలేరు. (ఈ సందర్భంలో 44వ ఆయత్ కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అందులో ఇదే విషయాన్ని మరో విధంగా వివరించడం జరిగింది. పోతే, అరబ్బే తరులకు ఖుర్ఆన్ సందేశం స్వీకరించకపోవడానికి ఒక సమంజసమయిన కారణం ఉందన్న వాదనను మేము దీనికి ముందే దూరం చేసి వేశాము. చూడండి ఖుర్ఆన్ అవగాహనం, సం.3, యూసుఫ్: పాదసూచి 2, ఇంకా 'రసాయిల్ వ మసాయిల్' వ్యాఖ్యానకర్త ఉర్దూ రచన, తొలి సంపుటి: పే 19 – 23).

అయిదవ విషయం, ఈ గ్రంథం జ్ఞానమున్న వారి కొరకు అన్నది. అంటే దీనిద్వారా వివేకవంతులయిన జనులే ప్రయోజనం పొంద గలరన్నమాట. అవివేకులయిన జనుల కొరకు ఇది నిష్ప్రయో జనం, రత్నానికీ రాయికీ మధ్య వ్యత్యాసం తెలియని వ్యక్తికి ఒక విలువయిన రత్నం ఏవిధంగా నిష్ప్రయోజనమో అదేవిధంగా ఇదీను.

ఆరవ విషయం, ఈ గ్రంథం శుభవార్తనిచ్చేది, హెచ్చరిక చేసేది అన్నది. అంటే ఇది కేవలం ఒక భావన, ఊహ, తత్వజ్ఞానం, రచనా విశేషమయిన ఉదాహరణ అందజేసే గ్రంథం కాదు, దాన్ని నమ్మినా నమ్మకపోయినా ఏ ప్రభావమూ పడకపోవడానికి. దీనికి భిన్నంగా ఇది ప్రపంచం మొత్తానికి ఎలుగెత్తి హెచ్చరిస్తోంది– దీన్ని నమ్మడం వల్ల కలిగే సద్పరిణామాలు అత్యంత ఉజ్వలం గానూ, నమ్మకపోయినందువల్ల కలిగే పరిణామాలు అత్యంత భయానకంగానూ వ్యక్తమవుతాయని. ఇటువంటి గ్రంథాన్ని ఒక అవివేకి మటుకే స్థూలంగా ఉపేక్షించగలడు.

2. అంటే, అది మా హృదయాల వరకు చేరే మార్గమేదీ తెరచు కుని లేదు.

3. అంటే, ఈ సందేశం నీకూ మాకూ మధ్యన వేర్పాటు తెచ్చి పెట్టింది. ఇది నిన్నూ మమ్మల్నీ పరస్పరం తెంచివేసి దూరం చేసింది. ఇదొక అవరోధంగా పరిణమించింది, నిన్నూ మమ్మల్నీ కలసి ఏకత్రం కానివ్వడం లేదు.

4. దీనికి రెండు అర్థాలు. ఒకటి, నీకు మాతోనూ, మాకు నీతోనూ ఎటువంటి అక్కర లేదు. రెండు, నీవు నీ సందేశాన్ని మానుకోక పోతే సరే, నీ పని నీవు చేసుకుంటూ ముందుకు సాగు. మేము సయితం నీ వ్యతిరేకతను మానుకోము. నిన్ను కించపరచడానికి మా వల్ల కాగలిగేదేదో చేస్తూ ఉంటాము.

5. అంటే, మీ హృదయాలపైన ఎక్కిన తెరల పొరలను తొలిగిం చడం నా శక్యం కాదు, మీ చెవుడెక్కిన చెవులను తెరవడమయినా, మీరు స్వయంగానే నాకూ మీకూ మధ్యన కట్టుకున్న అడ్డుగోడను పడగొట్టడమయినా నా వశంలో లేదు. నేనొక మనిషిని. అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వారినే బోధపరచగలను, వినడా నికి సిద్ధంగా ఉన్నవారినే వినిపించగలను, కలవడానికి సిద్ధంగా ఉన్నవారినే కలవగలను.

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

అడుగు జాడలు

# సహీహ్ బుఖారీ (4వ సంపుటం)

**ఉర్దూ అనువాదం: అల్లామా వహీదుజ్జమాఁ (ర.అలై)**

**తెలుగు అనువాదం : ముహమ్మద్ అజీజుర్రహ్మాన్**

## 6. 'ఖుముస్'* ప్రకరణం

### అధ్యాయం : 1

**416)** మహనీయ అలీ (రజి) కథనం: బద్ర్ యుద్ధంలో చేజిక్కిన విజయ ప్రాప్తి (మాలె గనీమత్)లో నుండి నా వాటాగా ఒక ఒంటె లభించింది. ప్రవక్త మహనీయులు(సఅసమ్) కూడా ఒక పడుచు ఒంటెను 'ఖుముస్' (అయిదవ భాగం) సొమ్ములో నుండి నాకు ఇచ్చారు.[1] దైవప్రవక్త పుత్రిక ఫాతిమా(ర.అ)ను వివాహమాడాలని సంకల్పించుకుని, కంసాలి పనిచేసే ఖైనుఖా తెగ వ్యక్తిని (యూదుని) వెంటబెట్టుకుని ఎడారి ప్రదేశానికి వెళ్ళాను– 'ఇజ్ఖిర్' గడ్డి పరకలను తేవడానికి. ఆ గడ్డిని కంసాలులకు అమ్మి తద్వారా వచ్చిన సొమ్ముతో వలీమా విందు చేయవచ్చని అనుకున్నాను. ఆ రెండు ఒంటెలకు కావలసిన సామగ్రిని, తొట్లను, సంచులు, త్రాళ్ళను సమకూర్చుకోవటంలో నిమగ్నుణ్ణి అయ్యాను. నా ఈ రెండు ఒంటెలు ఒక అన్సారీ సహాబీ చావిడి వద్ద కూర్చుని ఉన్నాయి. నేను సామగ్రినంతటినీ సమకూర్చుకుని తిరిగి వచ్చేసరికి ఆ రెండు ఒంటెల మూపురాలను ఎవరో కోసివేశారు. వాటి రొమ్ముల్ని చీల్చి, వాటి కాలేయాలను కోసుకున్నారు. ఆ పరిస్థితిని చూసిన నాకు ఉన్నపళంగా ఏడుపు వచ్చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడినవారెవరు? అని నేను అడిగితే, "హమ్జా బిన్ అబ్దుల్ ముత్తలిబ్. ఆయన ఇక్కడే ఈ ఇంట్లోనే ఉన్నారు. కొంతమందితో కలసి సారా త్రాగుతున్నార"[2] ని అక్కడున్న జనులు చెప్పారు. నేను తిన్నగా దైవప్రవక్త(స) దగ్గరకు వెళ్ళాను. ఆ సమయంలో జైద్ బిన్ హారిసా (రజి) కూడా అక్కడే కూర్చుని ఉన్నారు. దైవప్రవక్త(స) నన్ను చూడగానే, నేనేదో ఆపదలో ఉన్నట్లు పసిగట్టారు. "అలీ! ఇంతకీ ఏమైంది?" అని అడిగారు. దానికి నేను, "దైవప్రవక్తా! నాకు ఈ రోజు కలిగినంత దుఃఖావేదన ఎన్నడూ కలగలేదు. హమ్జా (రజి) నా రెండు ఒంటెలపైన దారుణానికి ఒడిగట్టారు. వాటి మూపురాలను కోసేశారు. వాటి రొమ్ముల్ని కూడా చీల్చేశారు. ఇప్పటికీ ఆయన ఆ ఇంట్లోనే అనేకమంది మిత్రులతో కలసి మద్యం సేవిస్తున్నారు" అని చెప్పాను. ఇది విని దైవప్రవక్త(స) దుప్పటి ఇవ్వమని కోరారు. దుప్పటి కప్పుకుని అటువైపు నడవసాగారు. నేను, జైద్ బిన్ హారిసా(రజి) కూడా ఆయన్ని అనుసరించాము. చివరకు హమ్జా కొలువుతీరి ఉన్న ఇంటివరకూ చేరుకుని, లోనికి వచ్చేందుకు అనుమతి కోరారు. జనులు లోనికి వచ్చేందుకు అనుమతి ఇచ్చారు. ఆ సమయంలో అక్కడున్న వారంతా సారా త్రాగుతున్నారు. హమ్జా పాల్పడిన అఘాయిత్యానికి గాను దైవప్రవక్త(స) గట్టిగా చీవాట్లు పెట్టసాగారు. తప్పతాగిన మైకంలో హమ్జా (రజి) కళ్ళు ఎర్రగా ఉన్నాయి. ఆయన దైవప్రవక్త(స) వైపు ఎగాదిగా చూశారు. తరువాత ఇంకాస్త పైకి చూశారు. ఆ తరువాత ప్రవక్త(స) మోకాళ్లపై దృష్టిని కేంద్రీకరించారు. ఆపైన ఇంకాస్త పైకి కళ్ళెత్తి ప్రవక్త(స) నాభి వైపు చూడసాగారు. చివరకు ప్రవక్త(స) ముఖారవిందంపై దృష్టి నిలిపి, "మీరంతా నా తండ్రి బానిసలు" అని అరిచారు. హమ్జా (రజి) మత్తులో ఉన్నారన్న సంగతిని గ్రహించి దైవప్రవక్త(స) అక్కణ్ణుంచి వెనుతిరిగారు. మేము కూడా ఆయన(స) వెనుకే బయల్దేరాము.

**417)** మహనీయ అబూబక్ర్ సిద్దీఖ్(రజి) హజ్రత్ ఫాతిమా(ర.అ)కు ప్రవక్త మహనీయులు (సఅసం) తన జీవితకాలంలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మహాప్రవక్త(స) ఇలా అన్నారు: "దైవప్రవక్తలు (అలైహిముస్సలామ్) వదలివెళ్ళినది(తరకా) వారసుల్లో పంపిణీ అవదు. మేము వదలి వెళ్ళినది (తరకా) 'సదఖా'గా పరిగణించబడుతుంది"– ఈ మాట విన్న హజ్రత్ ఫాతిమా(ర.అ)కు కోపం వచ్చింది. ఆమె గారు ఆనాటి నుంచీ జీవితాంతం హజ్రత్ అబూబక్ర్(రజి)ను కలుసుకోవటం మానేశారు. ఆమెగారు దైవప్రవక్త(స) తదనంతరం కేవలం ఆరు మాసాలు మాత్రమే జీవించి ఉన్నారు. హజ్రత్ ఆయిషా(ర.అ) ఇలా అన్నారు: దైవప్రవక్త(స) వదలి వెళ్ళిన ఖైబర్, ఫదక్, మదీనా సదకాలను వారసత్వంగా పంచి ఇవ్వమని ఫాతిమా(ర.అ) అబూబక్ర్(రజి)ని కోరారు. కాని అబూబక్ర్(రజి) అందుకు సుముఖంగా లేరు. "దైవప్రవక్త(స) తన జీవిత కాలంలో చేసిన ఏ ఆచరణనూ నేను పరిత్యజించలేను. ఎందుకంటే నేను గనక ప్రవక్త(స) వారి ఏ ఆచరణనయినా పరిత్యజిస్తే మార్గభ్రష్టుణ్ని అయిపోతానన్న భయం నాకుంది" అని అబూ బక్ర్(రజి) చెప్పేవారు. (అమ్మ ఆయిషా–ర.అ– ఇంకా ఇలా అన్నారు).

**దైవ ప్రవక్త(స) మదీనాలో వదలిపోయిన తరకాను హజ్రత్ ఉమర్(రజి) తన పరిపాలనా కాలంలో హజ్రత్ అలీ(రజి), హజ్రత్ అబ్బాస్(రజి)లకు పంచి ఇచ్చేశారు. అయితే ఖైబర్, ఫదక్ ఆస్తుల్ని మాత్రం ఇవ్వకుండా- నిలిపి ఉంచారు. ఇలా అన్నారు: "ఇవి రెండూ దైవప్రవక్త(స) యొక్క సదఖా. అత్యవసరంగా చెల్లించవలసిన హక్కుల నిమిత్తం లేదా తత్కాల అసాధారణ సంఘటనల దృష్ట్యా ఇవి ప్రత్యేకించబడ్డాయి. ఈ ఆస్తులు ఆయా కాలాల ఖలీఫాల పర్యవేక్షణలో ఉంటాయి"[1] జుహ్రీ ఇలా అన్నారు: ఈ రెండు ఆస్తులు ఇప్పటివరకూ అక్కడి ప్రభుత్వ అదుపు అజమాయిషీలోనే ఉన్నాయి...**

★ 'ఖుముస్' అంటే ఐదవ భాగం అని అర్థం. సత్య తిరస్కారులతో యుద్ధం జరిగినప్పుడు యుద్ధ ప్రాప్తి (మాలె గనీమత్)గా లభించిన సొమ్ములోని 5వ భాగం దైవం, దైవ ప్రవక్త(స), అనాథల కొరకు వేరు చేయటం జరుగుతుంది. బద్ర్ సంగ్రామం తర్వాత ఈ 'ఖుముస్' విధితమయింది.

416-1. సుదీర్ఘమైన ఈ హదీసును ఇమామ్ బుఖారీ(రహ్మ) ఇక్కడ తీసుకురావడంలోని ఉద్దేశం ఏమిటంటే విజయప్రాప్తిగా వశమయిన 'ఖుముస్' (ఐదవ భాగం) నుండి హజ్రత్ అలీ (రజి)కి ఒక పడుచు ఒంటె లభించిన ప్రస్తావన ఇందులో ఉండటమే. అబ్దుల్లాహ్ బిన్ జహష్(రజి) ఆధ్వర్యంలో సైనికులు చేజిక్కించుకున్న సొమ్ములోనిది ఈ ఒంటె. బద్ర్ యుద్ధానికి రెండు మాసాల క్రితం జరిగిన సంఘటన ఇది. అప్పటి వరకూ 'ఖుముస్'కు సంబంధించిన ఆజ్ఞ ఏదీ అవతరించలేదు. అయితే అబ్దుల్లాహ్ బిన్ జహష్ నాలుగు భాగాలను సైనికుల మధ్య పంపిణీ చేసి, అయిదవ భాగాన్ని తన స్వంత అభిప్రాయం ప్రకారం దైవప్రవక్త(స) కొరకు అట్టే పెట్టారు. పిదప ఖుర్ఆన్‌లో కూడా ఇలాంటి ఆదేశమే అవతరించింది.

416-2. వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆ సమయంలో ఒక గాయకురాలు కూడా హజ్రత్ హమ్జా (రజి) వద్ద ఉంది. ఆమె పాటపాడుతూ హమ్జాను రెచ్చగొట్టింది- పడుచు ఒంటెల కాలేయాన్ని కాల్చి దాని కబాబులు తినమని. తాగిన మైకంలో ఉన్న హమ్జా (రజి) వెంటనే లేచి దగ్గరలోనే ఉన్న ఒంటెల్ని చీల్చి వాటి కాలేయాన్ని తీసుకున్నారు.

హజ్రత్ అలీ(రజి) ఆవేదన కూడా అర్థం చేసుకోదగినది. అయితే ఆయన తన పినతండ్రి పట్ల దురుసుగా ప్రవర్తించలేదు సరికదా, కోపాన్ని, బాధను దిగమ్రింగారు, సరాసరి దైవప్రవక్త(స) సన్నిధికి వచ్చి, జరిగినదంతా నివేదించుకున్నారు. పరిస్థితుల స్వరూపాన్ని తెలుసుకోవడానికి దైవప్రవక్త(స) స్వయంగా సంఘటనా స్థలికి ఏతెంచారు. కాని మత్తులో జోగుతున్న పెత్తండ్రి హమ్జా(రజి)ను విచారించటం సమంజసం కాదని తలచి, తిరిగి వచ్చేశారు. అప్పటికింకా మద్యపానం నిషేధించబడలేదు. ఆయన మత్తు దిగిన తరువాత దైవప్రవక్త(స) ఆయన్ని పిలిపించి, ఆయన నుండి హజ్రత్ అలీ(రజి)కి నష్టపరిహారం ఇప్పించారని ఇబ్నె అబీ షైబా ఉల్లేఖనంలో ఉంది.

417-1. సుదీర్ఘమైన ఈ హదీసులో ఎన్నో ముఖ్యాంశాలతోపాటు 'ఖుముస్' ప్రస్తావన కూడా ఉంది. అందుకే ఇమామ్ బుఖారీ (రహ్మ) దీనిని ఇక్కడ పొందుపరిచారు. ప్రవక్తలమైన తాము వదలి వెళ్ళినది (ఆస్తి) పంపకం అవదని, అది ఏమైనా సరే సదకాగా పరిగణించబడుతుందని మహాప్రవక్త(స) చాలా స్పష్టంగా చెప్పి ఉన్నారు. అయితే దైవ సందేశహరుని ముద్దుల పుత్రిక హజ్రత్ ఫాతిమా(ర.అ) అప్పటి ఖలీఫా హజ్రత్ అబూబక్ర్(రజి)దగ్గరకు వెళ్ళి, తమకు రావలసిన వారసత్వ హక్కును పంచి ఇవ్వమని అడిగారు. కాగా; తాము వదలి వెళ్ళిన సదఖాకు ఎవరూ వారసులు కాజాలరన్న ప్రవక్త ప్రవచనం (హదీసు)ను అబూబక్ర్(రజి) స్వయంగా విని ఉన్నారు. మరలాంటప్పుడు ఆయన దానికి వ్యతిరేకంగా ఎలా వ్యవహరించగలరు? ఇకపోతే హజ్రత్ ఫాతిమా (ర.అ) గారి కోపానికి కారణం; ఈ హదీసు సమాచారం ఆమెకు అందకపోవటమే. అందుకే ఆమె తన తండ్రి వదలి వెళ్ళిన ఆస్తిలో భాగం ఇవ్వమని అడిగారు.

ఆ ఆస్తుల వివరాలు

'ఫదక్' అనే ప్రదేశం ఒకటి ఉంది. అది మదీనా నగరానికి మూడు మంజిల్‌ల దూరాన ఉంది. అక్కడి భూమిని దైవప్రవక్త(స) తన కోసం ఉంచుకున్నారు. ఇంకా మదీనాలోని బనూ నజీర్‌కి చెందిన ఖర్జూర తోటలు, ఏడు ముఖ్రీఖ్ తోటలు, అన్సారీ ఇచ్చిన భూమి, వాదియె ఖురాలోని మూడో వంతు మొదలగునవి- వీటిని పంచి ఇవ్వడానికి ఖలీఫా అబూబక్ర్ సిద్దీఖ్(రజి) నిరాకరించారు. ఆయన గనక ఫాతిమా (ర.అ) వాటాను వేరుచేసి ఇచ్చే మాటైతే, ప్రవక్త సతీమణుల వాటాను, హజ్రత్ అబ్బాస్(రజి) వాటాను కూడా తెగ్గొట్టి ఇవ్వాల్సి వచ్చేది. అదే గనక జరిగేటట్లయితే దైవప్రవక్త(స) ఆశించినది నెరవేరదు. అందుకే దీని పంపకానికి ఆయన నిరాకరించారు. దైవప్రవక్త(స) జీవిత కాలంలో ఆ భూముల ద్వారా వచ్చే ఫలసాయం ఎలా పంపిణీ అయ్యేదో, భవిష్యత్తులో కూడా అలాగే పంపిణీ అవుతూ ఉండాలని ఆయన భావించారు. ఇది అబూబక్ర్ ధర్మనిష్ఠకు, జాగరూకతకు పరాకాష్ఠ.

బైహఖీలోని ఒక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ఫాతిమా(ర.జి) అస్వస్థతకు గురైనప్పుడు ఆమెను పరామర్శించడానికి ప్రథమ ఖలీఫా అబూబక్ర్(రజి) వెళ్ళారు. అప్పుడు వారిద్దరి మధ్య ఉన్న మనస్పర్థ తొలగిపోయింది.

# సృష్టికర్త ఆరాధనే విజయానికి సోపానం



**యల్.యల్. ఎన్.**

**ప్రపంచంలో** రకరకాల మనుషులు ఉంటారు. ఖుర్‌ఆన్ వారిని మూడు రకాలుగా వర్గీకరించింది. ఎవరయితే దేవుని, ఆయన గ్రంథాన్ని, ఆయన ప్రవక్తను విశ్వసిస్తారో వారు మొదటి వర్గానికి చెందిన వారుగా పరిగణించింది. వారు ఎల్లప్పుడూ ఆయన బోధనల ప్రకారం నడుచుకుంటారు. ఎవరయితే వివిధ కారణాల వల్ల, దేవుణ్ణి అంగీకరించ కూడదని, దైవ సందేశాన్ని తిరస్కరించాలని లేదా ఇతర వస్తువులను దైవానికి భాగస్వాములుగా ఉంచుకోవాలని నిర్ణయించుకుంటారో వారిని రెండవ వర్గానికి చెందిన వారుగా పరిగణించింది. అలాంటి వారిని ఖుర్‌ఆన్ తిరస్కారులుగా నిర్ణయించింది, అంటే సత్యాన్ని కప్పిపుచ్చే లేదా తిరస్కరించే వారని అర్థం. మూడవ వర్గంలో రెండు పడవల్లో ప్రయాణించేవారుంటారు. విశ్వాసులతో, వారు కూడా విశ్వాసులమని చెబుతారు; తిరస్కారులకు మేము మీ పక్షమే అని చెబుతూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తారు. కానీ ఖుర్‌ఆన్ మాత్రం ఓ ప్రజలారా! అని మాత్రమే సంబోధిస్తుంది. అది ఏ వర్గానికి చెందిన వారితోనూ సంబంధం లేకుండా ప్రపంచ ప్రజలందరూ సృష్టికర్త అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని చెబుతోంది. ఆ విధంగా వారికి దైవానుగ్రహాలను పొందడానికి పుష్కలమైన అవకాశాలను అందిస్తుంది.

దివ్యఖుర్‌ఆన్‌లోని బఖర సూరా 21వ ఆయత్ ఇలా చెబుతోంది: "మానవులారా! మిమ్మల్నీ, మీకు పూర్వం వారినీ సృష్టించిన మీ ప్రభువును ఆరాధించండి. దీని ద్వారానే మిమ్మల్ని మీరు రక్షించుకునే అవకాశం ఉంది." ఏకైక దైవమైన అల్లాహ్‌నే ఆరాధించమని దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్ మానవాళిని ఉద్బోధిస్తుంది. దీనిద్వారానే మానవుడు సాఫల్యాన్ని పొందవచ్చని చెబుతోంది. ఈ విషయాన్ని ఖుర్‌ఆన్ ఎన్నో ఆయత్‌లలో విపులంగా అర్థమయ్యేలా స్పష్టపరిచింది. ఎందుకంటే మిమ్మల్ని, మీకు ముందు వారిని సృష్టించింది సృష్టికర్త అయిన అల్లాహ్‌యే.

మానవుడు సృష్టికర్తనే ఎందుకు ఆరాధించాలి? అన్న ప్రశ్నకు ఖుర్‌ఆన్ ఇలా సమాధానమిస్తోంది: సృష్టికర్తను ఆరాధించడం అనివార్యం, తద్వారానే మనిషి రక్షించబడతాడు. దైవ దాస్యంతోనే మనిషి రుజుమార్గంలో నడుస్తూ, అన్ని రకాల చెడు ఆలోచనలకు దూరంగా ఉంటూ, ఇహలోకంలో అన్ని రంగాలలో విజయాలను సాధిస్తూ పరలోకంలో నరక బాధలకు దూరంగా ఉండి స్వర్గ సాఫల్యం పొందుతాడని ఖుర్‌ఆన్‌లోని అనేక ఆయత్‌ల ద్వారా మనకు స్పష్టమవుతుంది.

మానవుడు దైవారాధన చేయటం వల్ల సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందటమే కాకుండా పరలోకంలో కూడా ఉన్నత స్థానాన్ని పొందగలడు. ✤



# మాదక ద్రవ్యాల నిషేధం 48

**- ఎస్.ఎమ్. మలిక్**

**దైవ సందేశహరులు(స)** మదీనాకు వచ్చినప్పుడు జనులు సారాయి త్రాగేవారు, జూదమాడేవారు, వారు ఈ రెంటి విషయంలో దైవప్రవక్త(స)ను ప్రశ్నించారు. ఆ సందర్భంలో దైవ వచనాలు అవతరించాయి :

> ప్రవక్తా! జనులు నిన్ను సారాయి, జూదం గురించి ప్రశ్నిస్తు న్నారు. చెప్పు, ఈ రెంటిలో మహా పాపముంది. జనులకు (కొంత) ప్రయోజనమూ ఉంది. కాని ఈ రెంటిలోని దోషమే వాటి ప్రయోజనం కన్నా ఘనమయినది. వారు ఇంకా నిన్ను అడుగుతున్నారు (దైవమార్గంలో) ఎంత ఖర్చుపెట్టాలి అని. చెప్పు, మీ అవసరాలకన్నా మించి ఉన్నదాన్ని (ఖర్చు పెట్టాలి). దైవం మీ కొరకు తన ఆదేశాలను ఇలాగే స్పష్ట పరుస్తాడు, మీరు యోచించాలని. (అల్ బకర 2: 219)

ఇది మత్తు పదార్థాల నిషేధానికి తొలి మెట్టు. ఇస్లామీయ శిక్షణా విధానం, దైవిక విజ్ఞత ఈ ఆదేశంలో ఇమిడి ఉన్నాయి. మత్తు పదార్థాల వాడకమయినా జూదం వంటి జాడ్యమయినా జనుల అలవాటు అభిరుచికి సంబంధించిన విషయం. అలవాటును మార్చడమంటే దానికి మానసిక చికిత్స అవసరమవుతుంది. అందువల్ల సారాయి, జూదం ఇత్యాది వాటిలో పాపపు అంశం వాటి ప్రయోజనం కన్నా ఎంతో అధికమని తొలుత తెలుపడం జరిగింది. అంటే వాటిని వీలయినంత త్వరగా వదలుకోవడం ఉత్తమం అని సూచించడం జరిగింది. ఇది తొలి దశ.

మలి దశలో కాస్త కఠినంగా ఆదేశించడం జరిగింది :

> విశ్వాసులారా! మీరు మత్తుగొన్న స్థితిలో, మీరు పలికే దేమిటో మీకు బోధపడనంత వరకు, నమాజ్‌కు సమీపించ కండి. (అన్ నిసా 4: 43)

అని ఆదేశించి, మత్తు పదార్థాలు మీ విధి నిర్వహణలో మీకు అంతరాయం కలిగిస్తాయి, మీరు వీలయినంత వరకు దాన్ని మానివేయాలని సూచిస్తూ అందులోని చెడుగును బహిర్గత పరచడం జరిగింది. అప్పటికే చాలామంది మానుకున్నా కొంత మంది సారాయి సేవిస్తూనే ఉన్నారు. అప్పుడు పరిస్థితులను ప్రస్ఫుటపరుస్తూ మూడవ దశలో అంతకన్నా కఠినంగా ఆదేశిస్తూ దైవ వచనం అవతరించింది :

> విశ్వసించిన వారలారా! నిస్సందేహంగా సారాయి, జూదం, దైవేతర పుణ్యస్థలాలు, పాచికలు- ఇవన్నీ అశుద్ధమయిన షైతాన్ కార్యకలాపాలు, వీటికి దూరంగా మెలగండి, మీరు సాఫల్యం పొందగలందులకు. (అల్ మాయిదా 5: 90)

సారాయి, జూదం వంటివి అరబ్బులకు ఉగ్గుతో అబ్బిన అలవాట్లు. అజ్ఞాన కాలంలో సారాయి తాగి వారు గర్వపడేవారు. సహచరుల్లో కొందరు ప్రారంభ దినాల్లో సారాయి త్రాగేవారు.

దాన్ని వారు ఒక్కసారిగా మానుకోవడం అత్యంత కఠినమయిన వ్యవహారం. అందువల్ల దాన్ని అంచెలవారీగా నిషేధించడం జరిగింది. దాని పూర్ణ నిషేధం 'బనూ నజీర్'ని ముట్టడించిన కాలంలో హిజ్రీ నాల్గవ సంవత్సరం జరిగింది. అలాగే జూదమాడి గెలవడం కూడా అరబ్బులకు గర్వకారణమయిన విషయంగా ఉండేది. ఎందుకంటే జూదంలో గెలిచిన వ్యక్తి ఆ డబ్బును తన అవసరాలకు మించిన దాన్ని అగత్యపరుల్లో ఖర్చుపెట్టేవాడు. అందువల్లనే దివ్య ఖుర్ఆన్ దాని మేళ్ళను కాదనలేదు. ఆ ప్రయోజనం చాలా అల్పమయింది. దాని దౌష్ట్యాలను ప్రస్తావించి నిషేధించింది :

> షైతాన్ కోరుకునేది, మద్యం, జూదం ద్వారా మీలో స్పర్ధలు సృష్టించి, వైషమ్యాన్ని ప్రేరేపించాలనే,.ఇంకా మిమ్మల్ని దైవ సంస్మరణకు, నమాజ్‌కూ దూరం చెయ్యాలనే, ఇకనయినా మీరు మానుకుంటారా? (అల్ మాయిదా 5: 91)

ఈ వచనాల అవతరణ తరువాత మదీనా పురవీధుల్లో సారాయి నిషేధించబడిందని ప్రకటనలు చెయ్యడం జరిగింది. ఆ సందర్భంలో సారాయి త్రాగే కూటముల్లో అది విన్నవారు సారాయి బానలు విరగ్గొట్టారు, త్రాగుతున్నవారు తమ పాత్రల్లోని సారాయిని పారబోశారు. త్రాగినవారు వుజూ చేసుకున్నారు, కొందరు స్నానాలు చేసుకున్నారు. మరి కొందరు సుగంధ ద్రవ్యాలు కూడా వాడారు. మదీనా వీధుల్లో సారాయి ఏరులయి పారింది.

దాని మీదట ప్రవక్త మహనీయులు(స) సారాయిని ఇలా అభిశపించారు :

> మద్యం పది విధాలుగా అభిశపనీయం; స్వయంగా మద్యమే అభిశపనీయం, దాన్ని త్రాగేవాడు, త్రాపేవాడు, అమ్మేవాడు, కొనేవాడు, దాన్ని కాసేవాడు, తయారు చేయించేవాడు, దాన్ని మోసేవాడు, ఎవరి కొరకు మోయ బడుతుందో వారు, దాని వెలను తినేవాడు- వీరంతా శపించబడినవారు. (ముస్నద్ అహ్మద్ 2 : 25)

ఆయన (స) ఇంకా ఇలా అన్నారు :

> ప్రతి మాదక పదార్థం సారాయే, ప్రతి మాదక పదార్థం నిషిద్ధం, ఎవరయితే ప్రపంచంలో మద్యం త్రాగుతూ చనిపోయాడో, అతను ముందు పశ్చాత్తాపం ప్రకటించకపోయినట్లయితే పరలోకంలో అక్కడి సారాయి త్రాగలేడు. (సహీహ్ ముస్లిమ్ : 2003)

ఇంకా ఆయన ఇలా కూడా అన్నారు :

"బుద్ధిని మందగింపజేసే ప్రతిదీ మద్యమే. (సహీహ్ బుఖారీ : 5588)

***ఆధారం :*** *సీరత్ ఇన్‌సైక్లోపీడియా : సం.7; పు.77-82*


యువతరానికి
విప్లవనాదం
చేతనవాదం

సహజీవన భావనల సావురాయి
గీటురాయి
వారపత్రిక

ఒక వారం చదవండి
ప్రతి వారం చదువుతారు !

చందా వివరాలు

| | |
|---|---|
| విడిప్రతి | ₹ 15 |
| ఆరు మాసాల చందా | ₹ 375 |
| సాలుసరి చందా | ₹ 750 |

ఆన్‌లైన్ ద్వారా పైకం చెల్లించి గీటురాయి వారపత్రికను తెప్పించుకోవచ్చు.

బ్యాంక్ అకౌంట్ వివరాలు
GEETURAI WEEKLY
Central Bank of India,
Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789768
IFSC Code. CBIN0282407

లేదా

పైకాన్ని యం.ఓ. లేక డి.డి. ద్వారా కూడా పంపవచ్చు. డి.డి ద్వారా పంపదలిస్తే డి.డి.ని 'Geeturai Weekly' పేర మాత్రమే తీయాలి.

GEETURAI WEEKLY
SANDESHA BHAVANAM, LAKKADKOT,
CHATTA BAZAR, HYDERABAD - 500 002.
Phone: 24564583, 24576237
E-mail: geeturaiweekly@gmail.com




**ఎవరైనా** చేసిన సహాయానికి, ఉపకారానికి బదులు కృతజ్ఞులుగా ఉండాలన్నది నైతిక బాధ్యత. అవసరం తీరే వరకూ వారి వెనుక తిరిగి తిరిగి అవసరం తీరిన తర్వాత ఎదుటివారిని మర్చిపోవటం అనేది కృతఘ్నుత! చిన్న చిన్న సహాయాలకు కూడా కృతజ్ఞతలు తెలుపటం, చిన్న చిన్న తప్పులకు కూడా క్షమాపణలు కోరటం చిన్నతనంగా మనం భావిస్తాం. కాని కృతజ్ఞతలు చూపక పోవడం, క్షమాపణలు కోరకపోవటం అనేవి అతినీచమైన లక్షణాలు. మనలోని ఈ లక్షణాల పట్ల మనం ఏమరుపాటుతో ఉన్నాము. మనల్ని పుట్టించిన సృష్టికర్త పట్ల అయినా కృతజ్ఞతా భావంతో ఉండాలన్న ధ్యాస కూడా మనకు లేకపోయింది. సృష్టికర్త పట్ల మనం ఏ విధంగా కృతజ్ఞతలు తెలుపుకో గలమో సంక్షిప్తంగా చర్చించు కుందాం.

కృతజ్ఞతలో మూడు రకాలుగా ఉన్నాయి. 1) హృదయం కృతజ్ఞతతో నిండిపోటం 2) మాటల ద్వారా కృతజ్ఞతలు తెలుపటం 3) మన చేతల్లో కృతజ్ఞతా భావం ఉట్టిపడుతూ ఉండటం.

మొదటి విధానంలో అల్లాహ్ మనకు ప్రసాదించిన వరాలను గుర్తించి, వాటి వల్ల జీవితం ఎంత హాయిగా గడుస్తుందో తెలుసు కోవాలి. ఏ ఏ ఆపదల నుండి అల్లాహ్ మనల్ని సురక్షితంగా ఉంచుతున్నాడో, ఏ ఏ బాధలు మన దరికి చేరకుండా ఉన్నాయో, ఎలాంటి కఠిన పరిస్థితుల నుంచి మనం గట్టెక్కామో, ఎంతటి భోగభాగ్యాలను మనం అనుభవిస్తున్నామో అన్నింటి పట్ల హృదయం కృతజ్ఞతతో నిండిపోవాలి. హృదయంలో ఉప్పొంగిన ఈ కృతజ్ఞతా భావం ఇతరులతో మనం మాట్లాడే ప్రతీ మాటలోనూ ధ్వనిస్తూ ఉండాలి. నోటితోను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మాటల ద్వారా కృతజ్ఞతలు తెలుపుకోవడం వల్ల ఎదుటివారు కూడా ప్రసన్నమై మనపై ఇంకా ఎక్కువ ప్రేమను కురిపిస్తారు.

రెండవ విధానమైన నోటితో లేదా మాటల ద్వారా కృతజ్ఞతలు తెలుపడం అనేది ఎదుటి వ్యక్తిని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. పైపై మాటలు కాకుండా ఆ కృతజ్ఞతా భావం హృదయాంతరాళాల నుండి వెలువడటం ఉత్తమం. ఒకరి నుండి సహాయాన్ని పొంది ఇంకొకరిని పొగిడే, కృతజ్ఞతలు చెప్పేవారు నికార్సైన కృతఘ్నులు. ఈ దుర్బుద్ధిని విడనాడాలి. పనులన్నీ చేయించుకుని చివరకు 'ఏం చేశావని తీసిపారేయటం అతిపెద్ద కృతఘ్నుతా లక్షణం. సహాయపడిన వారిని మర్చిపోవటం, ఇతరుల ఉపకారాన్ని మర్చిపోవటం కూడా కృతఘ్నుతే. మనకు సహాయపడిన వారికి, ఉపకారం చేసిన వారికి నోటిద్వారా తప్పకుండా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ధన్యవాదాలు, థ్యాంక్యూ, జజాకల్లాహు ఖైర్, షుక్రియా.. ఏది చెప్పినా ఎదుటివారు సంతుష్టులవుతారు.

మూడవ విధానం : చేతల ద్వారా కృతజ్ఞత ఉట్టిపడటం! అల్లాహ్ ఇచ్చిన వరాలను సరైన పద్ధతిలో ఉపయోగించి ఈ విధానాన్ని పూర్తి చేయగలం. ఉదాహరణకు డబ్బు మన దగ్గర ఉంటే దాన్ని ధర్మబద్ధమైన కార్యాలలో ఖర్చుపెట్టడం కూడా కృతజ్ఞతలోని ఒక అంశం అవుతుంది. మన శరీర భాగాలు కూడా గొప్ప సౌభాగ్యంగా మనం భావించాలి. అలాగే మనకు గల అక్షర జ్ఞానం, జనరల్ నాలెడ్జ్, అవగాహనా సామర్థ్యం, మనలోని టాలెంట్స్ అన్నింటినీ సక్రమమైన మార్గంలో వెచ్చించి దానిద్వారా పొందిన లాభానికి బదులు అల్లాహ్‌కు కృతజ్ఞులుగా ఉండాలి. మన నడవడికలో పొగరు, అహంకారం కాకుండా మృదుత్వం, కలుపుగోలుతనం ఉండాలి. ఇతరులకు సహాయం, ఉపకారం చేసినా కేవలం అది అల్లాహ్ వారికిచ్చిన మంచితనం వల్లనే సాధ్యమయిందని అల్లాహ్ పట్ల కృతజ్ఞులుగా ఉండాలి. ఇతరుల నుండి కృతజ్ఞతను ఆశించకుండా, చేసిన సహాయాన్ని ఎత్తిపొడవ కుండా ఉండటం, ఏది చేసినా దైవ సంతుష్టి కొరకు మాత్రమే చెయ్యాలి అనే భావన కూడా దైవం పట్ల గల కృతజ్ఞతా భావంతో సమానం.

ఎంత సేవ చేసినా కొందరు సంతృప్తి చెందరు. ఎంత సంపాదిం చినా, ఎన్ని వరాలు అనుభవిస్తున్నా ఎప్పుడూ కృతఘ్నుతా భావం తోనే ఉంటారు. దీనికి ప్రధాన కారణం షైతాన్ ప్రభావం. దివ్య

ఖుర్‌ఆన్‌లో దీని గురించి ప్రస్తావన ఉంది : “అలాగే, నీవు నన్ను మార్గభ్రష్టత్వానికి గురిచేసినట్లు నేను కూడా నీ రుజుమార్గంపై ఈ మానవుల కొరకు మాటువేసి కూర్చుంటాను. వెనుకా, ముందూ, కుడి, ఎడమా అన్నివైపుల నుండి వారిని చుట్టు ముట్టు తాను. వీరిలో అధిక సంఖ్యాకులను కృతజ్ఞులుగా చూడవు” (7:16,17) షైతాన్ అల్లాహ్‌ను పై విధంగా చాలెంజ్ చేసి ఉన్నాడు. దాని జవాబుగా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : “వెళ్ళిపో ఇక్కణ్ణుంచి, నీచుడవై, తిరస్కృతుడవై. వారిలో నిన్ను అనుసరించే వారందరితో నిన్ను కలిపి నరకాన్ని నింపుతాను. దీనిని నమ్ము.”
(అల్ ఖుర్‌ఆన్ 7: 18)

కృతఘ్నత అనేది డైరెక్టుగా నరకానికి తీసుకునిపోతుంది. ఖుర్‌ఆన్‌లో పదేపదే కృతఘ్నతకు పాల్పడిన జాతి గురించి ప్రస్తావించబడింది. అదే బనీ ఇస్రాయీల్ జాతి. ఫిరౌన్ నుండి విముక్తి కలిగించటం దగ్గరి నుండి మన్న్, సల్వాల ఆహారం, నీటి ఊటలు... అనేక రకాల వరాలను పొంది కూడా చరిత్రలో కృతఘ్నులైన జాతి వలె నిలిచిపోయారు.

కృతజ్ఞతా విషయంలో, సులైమాన్(అ) గురించి ప్రస్తావించాలి. ఆయన ఒక దండయాత్రకు వెళ్ళేటప్పుడు దారిలో ఒక చీమల లోయకు చేరుకున్నారు. అప్పుడు ‘ఒక చీమ ఇలా అన్నది : “చీమల్లారా! మీరు మీ పుట్టలలోకి దూరిపొండి, లేకపోతే సులైమాన్, అతని సైనికులు మిమ్మల్ని నలిపివేస్తారు. ఆ సంగతి వారికి కూడా తెలియకపోవచ్చు కూడా. సులైమాన్ దాని మాటలకు మందహాసంతో నవ్వి ఇలా అన్నాడు : “ప్రభూ! నన్నూ అదుపులో ఉంచు, నీవు నాకూ, నా తల్లిదండ్రులకు చేసిన ఉపకారానికి నేను కృతజ్ఞతలు తెలుపుతూ ఉండేందుకు, నీకు నచ్చిన మంచి పనులు చేస్తూ ఉండేందుకు...” (27: 18, 19)

మరోసారి ఒక రాణి సింహాసనాన్ని గ్రంథజ్ఞానం గల ఒకతను కళ్ళు మూసి తెరిచేలోగా సులైమాన్(అ) ముందుంచాడు. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది : “సులైమాన్ తన ముందు సింహాసనం పెట్టబడటం చూడగానే ఇలా అరిచాడు; ఇది నా ప్రభువు అనుగ్రహం. నేను కృతజ్ఞతలు తెలుపుతానో లేక కృతఘ్నుడనై పోతానో పరీక్షించటానికి ఆయన ఇలా చేశాడు” (27: 40). మన వద్ద ఎన్ని మేలైన వస్తువులున్నా, ఇతరుల వద్దనున్న మన వద్ద లేని వస్తువుని చూసి మనం బాధపడతాము. కాని విశ్వాసి లక్షణం ఏమిటంటే మనకిచ్చిన దానితో సంతృప్తి చెంది, దానికి కృతజ్ఞతలు తెలపటం.

కృతజ్ఞతా భావాన్ని పెంపొందించేందుకు ఒక చిన్న కథను పరిశీలిద్దాం: ఒక వ్యక్తి వద్దకు ఒక బీదవాడు వచ్చి తన బీదరికం గురించి ఏకరువు పెట్టుకున్నాడు. అంతా విని ఆ వ్యక్తి బీదవానితో “నేను నీకు ఒక లక్ష రూపాయలు ఇస్తాను. దానికి బదులు ఒక కాలు నీది నాకు ఇచ్చేయాలి” అన్నాడు. దానికి బీదవాడు ఒప్పుకో లేదు. పోనీ ఒక చెయ్యినైనా ఇచ్చేయి అన్నాడు. దానికి బీదవాడు ఒప్పుకోలేదు. పోనీ ఒక కన్ను ఇచ్చేయి అన్నాడు. దానికీ ఒప్పు కోలేదు. పోనీ ఒక చెవిని ఇచ్చేయి అన్నాడు. దానికీ ఒప్పుకోలేదు. అప్పుడు ఆ వ్యక్తి ఆ బీదవానికి హితవు గరుపుతూ ఇలా అన్నాడు: నీ వద్ద నగదు డబ్బు లేకపోయినా లక్షలు విలువ చేసే నీ శరీర భాగాలున్నాయి. దానికి నువ్వు అల్లాహ్‌కు కృతజ్ఞుడివై ఉండు. పుట్టినప్పటి నుండి గిట్టే వరకూ సదా నీకై పనిచేసే నీ శరీర భాగాల్లో ఏ ఒక్క భాగం చెడిపోయినా లక్షలు ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. అయినా గానీ అవి కొంతకాలం వరకే పనిచేస్తాయి. నీ శరీరం, నీ ఆరోగ్యం ఎంతో విలువైనవి. అవి బాగుంటే ఎన్నో లక్షల ఖర్చు నీకు ఆదా అయినట్లే!

కృతజ్ఞతా భావం పెంపొందటానికి మనకంటే పైన ఉన్నవారిని కాకుండా మనకంటే కింది స్థాయిలో ఉన్నవారిని చూడాలి. వారి కష్టాలను, కడగండ్లను చూడాలి. అప్పుడు సహజంగానే మన సమస్యలు, మన అవసరాలు చిన్నవిగా కనబడతాయి. హృదయం దైవం పట్ల కృతజ్ఞతతో నిండిపోతుంది.

షేఖ్ సాదీ (రహ్మ) ఒక సంఘటనను గురించి ప్రస్తావిస్తూ ఇలా రాశారు : ఒకసారి నా వద్ద చెప్పులు లేకుండా పోయాయి. చెప్పులు కొనడానికి డబ్బు కూడా లేదు. నేను ఎంతో దిగాలుగా మస్జిద్‌లోకి వెళ్ళి కూర్చున్నాను. అక్కడ ఒక వ్యక్తికి అసలు కాళ్ళే లేవు. అది చూసి నా హృదయం దైవం పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది. చెప్పులు లేకపోయినా కాళ్ళయినా ఉన్నాయి కదా అని మనసు తేలికపడింది.

సులైమాన్ (అ) గొప్ప హితబోధనే పలికారు :“ఎవడైనా కృతజ్ఞతలు తెలుపుకుంటే, అతని కృతజ్ఞతలు అతనికి లాభదాయకమవు తాయి. అలా చేయకుండా ఎవడైనా కృతఘ్నతకు పాల్పడితే, నా ప్రభువు నిరపేక్షాపరుడు, తనంతట తానే ఘనుడైనవాడు.”
(అల్ ఖుర్‌ఆన్ 27: 40)

కృతజ్ఞత అనేది హృదయాంతరాళంలో ఉద్భవించి నోటి ద్వారా వెలువడి చేతల్లో కనబడేలా ఉండాలి. అప్పుడే ఆ భావం పరిపూర్ణతను సంతరించుకుంటుంది.

కథ

# స్టేటస్...

- షేక్ అబ్దుల్ సమద్, నంద్యాల



**సత్తార్‌మియా,** రవిచంద్రతో కలిసి పట్టణంలోని సతీష్ గిఫ్ట్ కార్నర్ వెళ్ళారు. అక్కడ అన్ని రకాల గిఫ్టులు, మెమోంటోలు, శాలువాలు అన్ని దొరుకుతాయి. పైగా అవసరమైన స్టిక్కరింగ్ చార్జి తీసుకున్నా నీట్‌గా చేయించి ఇస్తారు. ఇద్దరూ టీచర్లు కాబట్టి ప్రతి ప్రోగ్రాంకు సతీష్ దుకాణంలోనే గిఫ్టులు తీసుకుంటారు. ఇంకా చెప్పాలంటే సతీష్ తండ్రి రమేష్ ఉన్నప్పటి నుండి ఇద్దరు పంతులయ్యలకు ఆ దుకాణంతో సంబంధాలు ఉన్నాయి. రమేష్ కాలం చేసిన తరువాత మొత్తం షాపు సతీష్ మెయింటెనెన్స్‌లోకి వచ్చింది. పెద్దలు, తండ్రి కాలం నుంచి పరిచయం కాబట్టి ఇద్దర్ని అంకుల్ అంటూ గౌరవ భావంతో చాయ్, కూల్ డ్రింక్స్ గట్రా తెప్పించడం మామూలే!

సత్తార్ మియా సభ్యుడిగా ఉన్న సంఘం ద్వారా నిర్వహించిన పోటీలలో గెలిచిన పిల్లలకు మెమోంటోలు తెచ్చే బాధ్యత సత్తార్ మియాపై పడింది. అసలు ఆ సంఘం వాళ్ళు ఎపుడూ సత్తార్ మియాకే ఆ బాధ్యత అప్పచెబుతారు. రవిచంద్ర కూడా సత్తార్ మియా లేనిది బయట అడుగు పెట్టడు. సత్తార్ మియా స్కూటి కూడా ఇద్దర్ని మోయడానికి అలువాటు పడింది. ఇద్దర్ని అయ్యామియ్యా అని చాలా మంది ముఖానే పిలిస్తే ఇద్దరు సంబరపడి పోతారు. రవిచంద్రకు ద్విచక్ర వాహనం కూడా నడపటం రాదు మరి. మెమోంటో సెలక్షన్ అయిపోయి డబ్బులు చెల్లించి స్టిక్కరింగ్ అవుతుంటే సతీష్ తెచ్చిన చాయ్ దట్టిస్తు కూర్చున్నారు ఇద్దరు సీనియర్ సిటిజన్స్.

అంతలో బురఖాలో ఓ అమ్మాయి వచ్చి సతీష్‌తో షాప్‌లో ఏదన్నా ఉద్యోగం ఉంటే ఇవ్వండి సార్ అని అడిగింది. లేదమ్మా ఫలానా షాప్‌లో కావాలని చెప్పి ఉన్నారు అక్కడ చూడండి అన్నాడు. "అక్కడ అడిగాను, కేవలం ఐదు వేలు ఇస్తామంటున్నారు పైగా పన్నెండు గంటలు పని ఉంటుంది అంటున్నారు, ఉదయం అన్ని శుభ్రపరుచాలంటా. జీతం తక్కువ పని ఎక్కువ" అంది. అంతే మరి పనులు అలాగే ఉంటాయి, సరే ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్ళు అవసరమైతే పిలుస్తాను. మా దగ్గర కూడా అలాంటి పనులుంటాయి, కాకపోతే జీతం ఓ వెయ్యి పదహేనొందలు ఎక్కువ ఇస్తాం. ఆదివారం మధ్యాహ్నం వరకు వచ్చేయి. వచ్చే నెల ఓ కాలేజి అమ్మాయికి పరీక్షలు ఉన్నాయట, మానేస్తాను అంటుంది. పక్కా కాదు అవసరమైతేనే ఫోన్ చేస్తా' అన్నాడు. వాళ్ళ సంభాషణ సత్తార్ మియా వాళ్ళు ఎక్కడ వింటారోనని జాగ్రత పడుతుంది ఆ అమ్మాయి. ఏదో మరోసారి రెక్వస్ట్ చేసి తన సెల్ నెంబర్ ఇచ్చి వెళ్ళిపోయింది.

అంతలో మొత్తం మెమోంటోలు ప్యాక్ చేసి ఇచ్చింది షాప్‌లో ఉన్న అమ్మాయి. వెళ్ళేటప్పుడు రవిచంద్ర నసిగాడు, సత్తార్! ఉద్యోగం కోసం వచ్చిన ఆ అమ్మాయికి పాపం ఎన్ని అవసరాలు ఉన్నాయో కదా అని. నిజమే సత్తార్ మియా కూడా అదే ఆలోచనలో ఉన్నాడు. మరి ఏంచేద్దాం? ఇద్దరు

చర్చించుకుంటు సతీష్ దగ్గర ఆ అమ్మాయి నెంబర్ తీసుకున్నారు. వేరే వాళ్ళయితే సతీష్ సెల్ నెంబర్ ఇచ్చేవాడు కాదేమో! సత్తార్ మియా, రవిచంద్ర కనపడకుండా కొన్ని సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారు. ఎవరికి ఏదన్నా అవసరం ఉందంటే.. తమ పరిధిలో ఉంటే హెల్ప్ చేస్తారు. ఇద్దరు చెరో కొంతా వేసుకొని సహాయం చేస్తారు. ఫీజు కట్టలేని ఎందరో పేద పిల్లలను వీళ్ళు ఆదుకున్న సంఘటనలు ఉన్నాయి. మరి ముఖ్యంగా కులాలు, మతాలు కాకుండా అవసరం తీవ్రత చూస్తారు. ఎలాంటి ప్రచారాలు ఉండవు. ముందు జీతాల నుండి ఇచ్చేవారు, ఇపుడు పెన్షన్ నుంచి ఇస్తున్నారు అంతే తేడా. తమ వంతుగా ఖర్చు చేస్తారు.

రెండు రోజుల తరువాత మళ్ళీ సత్తార్ ద్వయం షాపులో పని కోసం వచ్చిన అమ్మాయి విషయం చర్చలో పడ్డారు. ఆ అమ్మాయి డిగ్రీ చేసినట్లు చెబుతుండగా విన్నారు. ఇద్దరూ మధ్యాహ్నం వరకు ఆ అమ్మాయి కోసం తాము ఏమి చేయగలం అని ఆలోచించారు. వాసు కాలేజి యజమాని వాసుదేవా రెడ్డి తమ వాకర్ ఫ్రెండ్. ఆయన్ను కాలేజిలో ఏదన్నా నాన్ టీచింగ్ పోస్ట్ ఉందేమో అడుగుదాం అనుకున్నారు. ముందు ఆ అమ్మాయి చేస్తుందో లేదో ఓ సారి తెలుసుకుందాం అనుకుని ఫోన్ చేసారు. సత్తార్ మియా రెండు సార్లు ఫోన్ చేస్తే అవతల కలిసింది. ఎవరో పెద్దాయన సెల్ తీసినట్లు ఉన్నారు. ఎవరూ.. ఎవరు అంటున్నారు. మేము షాపు వాళ్ళము, మీ అమ్మాయి ఏదో పార్ట్ టైము ఉద్యోగం కావాలని అడిగింది, అందుకే ఫోన్ చేసాం అన్నారు. ఏ అమ్మాయి కరిష్మానా, సలీమానా అడిగాడు అవుతల. రవిచంద్ర ఫోన్ తీసుకున్నాడు ఈ నెంబర్ ఎవరిదో ఆ అమ్మాయికి ఇవ్వండి సామి అన్నారు. ఈ ఫోన్ కోడలుది, ఎవరికి ఉద్యోగం? రాంగ్ నెంబర్ ఏమో అంటూ అలాగే ముంతాజ్! కోన్కి ఫోన్ కరీమా అంటున్న వాయిస్ వినిపిస్తుంది. అవతల ఫోన్ అందుకున్న శబ్దం. హలో ఎవరండీ, ఏ షాపు అంటుంది. మొన్న సతీష్ షాపులో సెల్ నెంబర్ ఇచ్చావు కాదమ్మా! ఓ సారి విచారిద్దామని, మీ ఇల్లు ఎక్కడమ్మా అన్నారు. మా యింటితో ఏం పని అండీ, మీది ఏ షాపో చెబితే నేను వచ్చి కలుస్తాను అంది ఆ అమ్మాయి. కాలేజిలో పోస్ట్ ఉందమ్మా నీ వివరాలు కావాలని అడిగినాము అంటే మాది చాంద్ పేట, కరీముల్లా ఇల్లంటె ఎవరైనా చెబుతారు అంది. సరేలేమ్మా రేపు ఫోన్ చేస్తాం అంటు కట్ చేసారు. భోజనాల టైమ్ అవుతుందని మిత్రులు విడిపోతూ సత్తార్ మియా మస్జిద్ వైపు నడిచారు.

సత్తార్ మియాకు చాంద్ పేటలో చాలా మంది తెలుసు. దూరపు బంధుత్వాలు కూడా ఉన్నాయి. రవిచంద్రతో కలిసి సాయంత్రం వెళ్ళారు. ఇంటి అడ్రస్ తొందరగానే దొరికింది. కరీముల్లా తన ఏజ్ గ్రూప్ కాబట్టి సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించారు. ఆయన కూతుళ్ళకు ఏదన్నా సంబంధం ఉందేమో అనుకుంటున్నారు. ఇంకా రవిచంద్ర మీ అమ్మాయి ఉద్యోగం కోసం నెంబర్ ఇచ్చింది అన్నారు. 'ఇది మా కోడలి పని అయి ఉంటుంది. అబ్బాయి ఆర్టీవో ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్. ఇంట్లో పని ఉంటుందని, బోర్ కొడుతుందని ఉద్యోగ వేటలో పడింది. పైగా ఏదో స్టేటస్ కోసం అంటుంది. ఒక్కడే కొడుకు, నాకు పెన్షన్ వస్తుంది. పెళ్ళీడుకు వచ్చిన ఇద్దరు ఆడ పడుచులు ఉన్నారు. ఇంటివద్ద నమాజ్ వగైరా చూసుకుంటూ ఉండమంటే ఏదో లగ్జరీల కోసం, స్టేటస్ కోసం ఉద్యోగం చేస్తానని సతాయిస్తుంది' అంటు చెప్పుకుపోతున్నారు. అపుడే ఆఫీసు నుంచి కొడుకు కరీముల్లా వచ్చాడు. విషయం తెలిసి అగ్గిమీద గుగ్గిలం అయి భార్య తీరుకు నొచ్చుకున్నాడు. నేను మా ఆవిడకు కౌన్సిలింగ్ చేస్తాను అన్నాడు. సత్తార్ మియా, రవిచంద్రకు గేటు వరకు వచ్చి వీడ్కోలు ఇచ్చాడు.



'చరితార్థులు'



# కెప్టన్ అబ్బాస్ అలీ

150

(1920-2014)



✆ 9440241727

బ్రిటిష్ పాలనను, దోపిడీని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమర వీరుల గురించి చరిత్ర కారుడు, బహుగ్రంథ కర్త **సయ్యిద్ నశీర్ అహమ్మద్** రూపొందించిన ఆల్బమ్ **'చరితార్థులు'** (తెలుగు) 'ది ఇమ్మోర్టల్స్' (ఇంగ్లీషు) నుండి గీటురాయి పాఠకుల కోసం ప్రత్యేకం

**మాతృభూమి** విముక్తి కోసం అటు భారత జాతీయ సైన్యం యోధునిగా ఆంగ్ల సైన్యాలతో తలపడి, ఇటు సామ్యవాదం లక్ష్యంగా ఎంచుకుని సాగుతున్న రాజకీయ పోరాటాలలో చురుగ్గా పాల్గొన్న కెప్టన్ అబ్బాస్ అలీ 1920 జనవరి మూడున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బులంద్ షహర్ జిల్లా ఖుర్జా గ్రామంలోని జమీందారి కుటుంబాన జన్మించారు. ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని అంగీకరించని ముస్లిం రాజపుత్ర కుటుంబం నుండి వచ్చిన అబ్బాస్ అలీ ఉన్నత పాఠశాల విద్యార్థిగా సర్దార్ భగత్ సింగ్ స్థాపించిన 'నౌజవాన్ భారత్ సభ'లో సభ్యులయ్యారు. ఆ తరువాత ఉన్నత విద్యకోసం అలీఘర్ విశ్వవిద్యాలయానికి వెళ్ళిన ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ కున్వర్ ముహమ్మద్ అష్రఫ్ శిష్యరికంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య సభ్యత్వం చేపట్టారు. అష్రఫ్ ప్రేరణతో బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో తిరుగుబాటుకు ప్రోత్సాహించాలన్న ఉద్దేశ్యంతో అబ్బాస్ అలీ వ్యూహాత్మకంగా 1939లో బ్రిటిష్ సైన్యంలో చేరారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో భాగంగా 1941లో ఆయన సింగపూర్ వెళ్ళారు. 1942లో జపాన్ సైన్యాలకు బ్రిటిష్ బలగాలు లొంగిపోవడంతో ఇతర సైనికులు, సైన్యాధికారులతోపాటుగా అబ్బాస్ అలీ యుద్ధఖైది అయ్యారు. ఆ సందర్భంగా, 1943లో చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షాహ్ జఫర్ సమాధి వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన ప్రసంగం మాతృభూమి విముక్తి కోసం అంకితమయ్యేందుకు అబ్బాస్‌ను సంసిద్ధం చేసింది. భారత జాతీయ సైన్యంలో చేరిన ఆయనకు 'కెప్టెన్' హోదా లభించింది. సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన 'చలో ఢిల్లీ' నినాదానికి అనుగుణంగా ఆంగ్ల సైన్యాలతో పోరాటానికి అబ్బాస్ అలీ అరకాన్ యుద్ధక్షేత్రం వెళ్ళారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ పరాజయంతో భారత జాతీయ సైన్యం వెనకడుగు వేయాల్సి వచ్చింది. ఆ క్రమంలో బ్రిటిష్ సైన్యం భారత జాతీయ సైన్యం యోధులతో పాటుగా ఆయనను అరెస్టు చేసింది. అరెస్టు తరువాత బ్రిటిష్ సైన్యాధికారులు కోర్టు మార్షల్ జరిపి అబ్బాస్‌కు మరణశిక్ష ప్రకటించారు. ఈలోగా బ్రిటిష్ వలస పాలకుల నుండి భారతదేశానికి పూర్తిగా స్వాతంత్ర్యం లభించడంతో ఆయనకు విధించిన మరణ శిక్ష రద్దయ్యింది. స్వాతంత్ర్యం లభించాక 1948లో ఆచార్య నరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ, డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా సహచర్యంలో సోషలిస్టు పార్టీ నాయకులుగా అబ్బాస్ అలీ ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ కృషిలో భాగంగా ప్రజల పక్షంగా అబ్బాస్ అలీ సాగించిన పోరాటాల ఫలితంగా 1948 నుండి 1974 వరకు ఆయన 50 సార్లకు పైగా అరెస్టు, ప్రభుత్వ నిర్బంధాలకు గురయ్యారు. చివరకు 1975లో ఏర్పడిన అత్యాయికపరిస్థితి, నియంతృత్వ పోకడలను వ్యతిరేకించినందుకుగాను అబ్బాస్ అలీ 19 మాసాలు జైలులో గడపాల్సి వచ్చింది. 1978లో ఉత్తర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఆయన ఎన్నికయ్యారు. సమ సమాజ స్థాపన ప్రధాన లక్ష్యంగా సాగుతానని ప్రకటించి న్యూఢిల్లీ కార్యక్షేత్రంగా శ్రమించిన కెప్టెన్ అబ్బాస్ అలీ 2014 అక్టోబర్ 11న అలీఘర్‌లో కన్నుమూశారు. ✤

## తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిఃస్టర్డ్) ఇస్లామీ సాహిత్యం - వివరాలు

| | పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|---|
| **ఖుర్ఆన్ (Quran)** | | | |
| 01. | దివ్యఖుర్ఆన్ | 14 | 375 |
| 02. | ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు | 32 | 25 |
| 03. | అల్ ఫాతిహా | 52 | 12 |
| 04. | దివ్య ఖుర్ఆన్ 30వ భాగం | 57 | 40 |
| 05. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-10 | 87 | 300 |
| 06. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-1 | 131 | 200 |
| 07. | ఖుర్ఆన్ దైవ గ్రంథం | 137 | 20 |
| 08. | **The Holy Quran is Infallabil (English)** | 173 | 150 |
| 09. | దివ్య ఖుర్ఆన్ భావానువాదం | 216 | 200 |
| 10. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-2 | 218 | 250 |
| 11. | ఖుర్ఆన్ గమ్యపథం | 222 | 15 |
| 12. | దివ్య ఖుర్ఆన్‌లోని పారిభాషికాలు | 242 | 50 |
| 13. | ఖుర్ఆన్ వెలుగు | 253 | 25 |
| 14. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-4 | 260 | 250 |
| 15. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-5 | 272 | 250 |
| 16. | ఖుర్ఆన్ సౌరభాలు | 278 | 160 |
| 17. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-6 | 286 | 350 |
| 18. | దివ్యఖుర్ఆన్ పరిచయం | 288 | 100 |
| 19. | ఖుర్ఆన్ అవగాహనం-సూరె నూర్ | 294 | 100 |
| 20. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-7 | 296 | 350 |
| 21. | దివ్యఖుర్ఆన్ కుటుంబ వ్యవస్థ | 298 | 30 |
| 22. | ఖుర్ఆన్ వెలుగులో యువకులు | 301 | 75 |
| 23. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి- 8 | 308 | 400 |
| 24. | ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-3 | 1249 | 300 |
| 25. | **E- Quran (M.P.3` Software CD)** | 8002 | 30 |
| **హదీసు పుస్తకాలు (Hadees Books)** | | | |
| 26. | హదీసు వెలుగు | 77 | 175 |
| 27. | ప్రవక్త ప్రవచనం | 80 | 100 |
| 28. | మాటల ముత్యాలు | 98 | 40 |
| 29. | సూక్తి శతకం (పద్యరూపం) | 176 | 15 |
| 30. | హదీసు ప్రబోధిని-1 | 195 | 150 |
| 31. | సహీహ్ బుఖారీ-1 | 279 | 300 |
| 32. | సహీహ్ బుఖారీ-2 | 287 | 250 |
| **32ఎ.** | **సహీహ్ బుఖారీ-3** | **334** | **400** |
| 33. | ఉన్నత వ్యక్తిత్వానికి ఉత్తమ గుణాలు | 295 | 25 |
| **ప్రవక్త ముహమ్మద్ (స) జీవితం (Seerath Books)** | | | |
| 34. | మహాప్రవక్త ముహమ్మద్ (స) | 13 | 150 |
| 35. | హేతువు కాంతిలో దైవప్రవక్త (స) | 18 | 20 |
| 36. | ఆదర్శమూర్తి | 21 | 25 |
| 37. | దివ్య ఖుర్ఆన్ ముహమ్మద్ (స) రచనకాదు | 23 | 12 |
| 38. | ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ | 73 | 30 |
| 39. | దివ్య గ్రంథంలో దైవప్రవక్త | 81 | 10 |
| 40. | ప్రియ ప్రవక్త | 91 | 25 |
| 41. | ఎడారి పువ్వు | 125 | 150 |
| 42. | మానవ మహోపకారి ముహమ్మద్ (స) (చిన్నది) | 138 | 15 |
| 43. | మిలాద్ ఉన్ నబీ (స) | 162 | 8 |
| 44. | ప్రవక్త పలుకులు - జరిగిన సంఘటనలు | 169 | 15 |
| 45. | భారతీయ ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్ (స) | 237 | 40 |
| 46. | మానవ మహోపకారి ముహమ్మద్ (స) (పెద్దది) | 269 | 150 |
| 47. | ముహమ్మద్ (స) అందరి కోసం | 280 | 40 |
| 48. | Muhammad The Prophet of Islam(PBHU)-English | 293 | 20 |
| 49. | ప్రవక్త జీవితం - ఆదర్శ దృశ్యమాలిక | 246 | 35 |
| 50. | ప్రియ ప్రవక్త(స) విశిష్ట వ్యక్తిత్వం | 300 | 30 |
| 51. | అందరి ప్రవక్త ముహమ్మద్ (స) | 310 | 30 |
| **జీవిత చరిత్రలు (Life Histories)** | | | |
| 52. | దైవప్రవక్తలు - 1 | 7 | 15 |
| 53. | దైవప్రవక్తలు - 2 | 39 | 15 |
| 54. | దైవప్రవక్తలు - 3 | 40 | 15 |
| 55. | దైవప్రవక్తలు - 4 | 42 | 30 |
| 56. | ప్రవక్త సందేశం | 56 | 25 |
| 57. | హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజం (రజి) | 109 | 35 |
| 58. | హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 115 | 20 |
| 59. | ప్రవక్త వారి ప్రాణ మిత్రులు | 118 | 35 |
| 60. | హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) | 119 | 25 |
| 61. | హజ్రత్ అలీ (రజి) | 120 | 25 |
| 62. | దైవ దౌత్యం ముగింపు | 123 | 30 |
| 63. | హజ్రత్ ఆయెషా సిద్దీఖా (ర.అన్హా) | 126 | 40 |
| 64. | హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి) | 145 | 12 |
| 65. | ఒయాసిస్సు | 208 | 36 |
| 66. | ప్రవక్త (స) కుమార్తెలు | 284 | 25 |
| **జమాఅతె ఇస్లామీ హింద్ ఉద్యమ సాహిత్యం (History of J.I.H)** | | | |
| 67. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 1 | 83 | 40 |
| 68. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 2 | 94 | 35 |
| 69. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 3 | 114 | 80 |
| 70. | జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు | 122 | 15 |
| 71. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 5 | 192 | 80 |
| 72. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 4 | 197 | 50 |
| 73. | జమాఅతె ఇస్లామీ హింద్ సందేశం భారత దేశం భవిష్యత్తు | 214 | 14 |
| 74. | సత్యధర్మంలో సంఘ జీవనం | 255 | 35 |
| 75. | ఇస్లామీయ ఉద్యమం | 258 | 80 |
| 76. | ఇస్లామీయ ఉద్యమం, కార్యకర్తలసంబంధాలు | 263 | 30 |
| 77. | ఇస్లామీయ ఉద్యమం, విజయానికి సోపానాలు | 265 | 35 |
| **సందేశసాహిత్యం (Dawa Literature)** | | | |
| 78. | ధర్మ సంస్థాపనం | 1 | 25 |
| 79. | ఇస్లాం పరిచయం | 2 | 25 |
| 80. | ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్-2) | 4 | 25 |
| 81. | మరణానంతర జీవితం | 12 | 15 |
| 82. | శ్రేయస్కర మార్గం | 15 | 25 |
| 83. | కారుణ్య వ్యవస్థ | 24 | 25 |
| 84. | ఇదియే ఇస్లాం | 27 | 90 |
| 85. | యదార్థమేది? | 28 | 15 |
| 86. | లోకశాంతి | 30 | 15 |
| 87. | దైవ నియమావళి | 31 | 12 |
| 88. | ఇస్లామీ మతధర్మం | 37 | 20 |
| 89. | సత్యధర్మం | 38 | 25 |
| 90. | నేను ఆరాధించే ఇస్లాం | 41 | 60 |
| 91. | సాక్ష్యం మానవాళి సమక్షంలో | 43 | 25 |
| 92. | ధర్మపథంలో జీవన రథం | 51 | 18 |
| 93. | నిర్మాణం - విచ్ఛిన్నం | 53 | 25 |
| 94. | ప్రభువు పిలుస్తున్నాడు | 71 | 60 |
| 95. | మానవులంతా ఒక్కటే | 89 | 20 |
| 96. | మానవ సేవ | 92 | 15 |
| 97. | సామాజిక న్యాయం | 96 | 10 |
| 98. | భారతీయ సమాజంలో పరమత సహనం | 100 | 30 |
| 99. | భారత దేశంలో ఇస్లాం సందేశం | 104 | 35 |
| 100. | సత్యాన్వేషణ | 106 | 25 |
| 101. | మానవుల్లో సోదర భావం | 110 | 15 |
| 102. | శాంతి ఎలా స్థాపించబడుతుంది? | 111 | 30 |
| 103. | ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి? | 112 | 15 |
| 104. | సత్య సందేశం - ముస్లిమేతరులు | 168 | 20 |
| 105. | ఇస్లాం ధ్యేయం ఏమిటి? | 182 | 30 |
| 106. | ఇస్లామీయ వ్యవస్థలో ముస్లిమేతరులహక్కులు | 189 | 25 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 107. ఏకేశ్వరవాదమంటే? | 202 | 20 |
| 108. ఏకేశ్వరవాద మౌలిక భావన | 281 | 40 |
| **దళితులు - ఇస్లాం (Dalit-Islam)** | | |
| 109. అంటరానితనం | 25 | 2 |
| 110. దళితులసముద్ధరణ - ఇస్లాం | 200 | 50 |
| **బాలలసాహిత్యం (Children's Literature)** | | |
| 111 ఖుర్ఆనీ గాథలు | 9 | 10 |
| 112. నీతి కథలు - 1 | 33 | 15 |
| 113. నీతి కథలు - 2 | 34 | 15 |
| 114. నీతి కథలు - 3 | 44 | 20 |
| 115. నీతి కథలు - 4 | 45 | 20 |
| 116. విరిసిన మొగ్గలు | 50 | 10 |
| 117. ప్రియమైన అమ్మకు | 60 | 10 |
| 118. తీర్పులు | 62 | 20 |
| 119. ఈ తల్లి ఒడిలో | 63 | 15 |
| 120. మహనీయులబాట-1 | 66 | 35 |
| 121. మహనీయులబాట-2 | 67 | 35 |
| 122. మణిహారం -1 | 68 | 12 |
| 123. మణిహారం - 2 | 69 | 15 |
| 124. ఇస్లాం ప్రబోధిని - 1 | 86 | 55 |
| 125. ఇస్లాం ప్రబోధిని - 2 | 99 | 60 |
| 126. ఇస్లాం ప్రబోధిని - 3 | 108 | 80 |
| 127. బాలశ్రామికులు | 121 | 10 |
| 128. ఇస్లాం ప్రబోధిని - 4 | 127 | 80 |
| 129. బాలలసంవత్సరం - ఇస్లామీ సందేశం | 171 | 10 |
| 130. బాలబాలికలకు ఖుర్ఆన్ పరిచయం | 185 | 30 |
| 131. బాలబాలికలు - ఇస్లాం పరిచయం | 212 | 30 |
| 132. భోలా భయ్యా | 217 | 15 |
| 133. బాలబాలికలకు మంచి కథలు | 221 | 25 |
| 134. బాలవనం | 268 | 80 |
| 135. బుష్రా ఉత్తరాలు | 8003 | 5 |
| 136. దానా హకీం | 135 | 25 |
| **చరిత్ర (History)** | | |
| 137. షహీద్-యె-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్ | 140 | 40 |
| 138. మైసూర్ పులి - టిప్పు సుల్తాన్ | 141 | 40 |
| 139. భారత స్వాతంత్రోద్యమం - ముస్లిములు | 142 | 40 |
| 140. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం మహిళలు | 150 | 160 |
| 141. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం యోధులు-1 | 174 | 200 |
| 142. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం ప్రజా పోరాటాలు | 175 | 100 |
| 143. మత సామరస్యం - ఔరంగజేబ్ | 203 | 40 |
| 144. 1857 - ముస్లిములు 1857 | 219 | 150 |
| 145. భారత దేశ సంస్కృతిపై ఇస్లాం, ముస్లింల ప్రభావం | 262 | 35 |
| **మహిళలసాహిత్యం (Women Literature)** | | |
| 146. పరదా ప్రగతికి ప్రతిబంధకమా? | 20 | 15 |
| 147. మహిళలఉపాధి - పరిధులు, అవసరాలు | 165 | 15 |
| 148. మగువలమాటలు | 188 | 30 |
| 149. మర్యం జమీలాతో ఇంటర్వ్యూ | 198 | 15 |
| 150. మహిళలు - మస్జిద్ | 223 | 15 |
| 151. భారత నారి | 226 | 16 |
| 152. ఇస్లామీయ ఉద్యమంలో మహిళలు | 256 | 15 |
| 153. పరదా | 261 | 100 |
| 154. ఇస్లాంలో మహిళలు | 276 | 35 |
| 155. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| **కుటుంబ జీవితం (Family Life)** | | |
| 156. నికాహ్ ప్రసంగం | 26 | 10 |
| 157. దాంపత్య నియమాలు | 139 | 20 |
| 158. భ్రూణ హత్యలు | 151 | 12 |
| 159. బహుభార్యాత్వం-ఎప్పుడు? ఎందుకు? | 152 | 25 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 160. వివాహ సంబంధాలఎంపిక ఎలా చేయాలి? | 153 | 12 |
| 161. ఉమ్మడి కుటుంబం - ఇస్లాం | 154 | 15 |
| 162. వివాహ సంబంధాలు - అసమానతా భావాలు | 155 | 12 |
| 163. తలాఖ్ | 156 | 20 |
| 164. లింగ వివక్ష | 157 | 12 |
| 165. సంతానానికి శిక్షణ | 158 | 15 |
| 166. వివాహాలు - దుబారా ఖర్చులు | 159 | 15 |
| 167. కట్న కానుకలు - వారసులఆస్తిహక్కులు | 164 | 15 |
| 168. లైంగిక సంబంధాలు - ప్రకృతి నియమాలు | 172 | 35 |
| 169. తల్లిదండ్రులు, సంతానం - హక్కులు, బాధ్యతలు | 177 | 25 |
| 170. బాల్య వివాహాలు ఇస్లామ్ | 230 | 12 |
| 171. ఇస్లాంలో భరణం | 243 | 25 |
| 172. ఇస్లాంలో నికాహ్ భావన | 267 | 25 |
| **రమజాన్ (Ramadan Books)** | | |
| 173. రమజాన్ శుభాలకు అర్హులు | 148 | 12 |
| 174. రమజాన్ సత్కార్యాలసమాహారం | 149 | 30 |
| 175. రమజాన్‌కు స్వాగతం | 181 | 25 |
| 176. రమజాన్ ఉపవాసాలు | 186 | 30 |
| 177. ఆధ్యాత్మిక ప్రక్షాళన - రోజా | 306 | 120 |
| **హజ్జ్(Hajj)** | | |
| 178. హజ్జ్ పరమార్థం | 133 | 10 |
| 179. త్యాగనిరతి | 199 | 10 |
| 180. హజ్జ్ యాత్ర | 238 | 40 |
| **ఆర్థికఅంశాలు (Economical Matters)** | | |
| 181. పెట్టుబడిదారీ, సామ్యవాదం, ఇస్లాం | 61 | 15 |
| 182. మానవుని ఆర్థిక సమస్యలు-ఇస్లామీయ పరిష్కారం | 206 | 30 |
| 183. బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్ రంగాలు - ఇస్లాం | 229 | 20 |
| 184. ఆధునిక యుగంలో వడ్డీపై నిషేధం సాధ్యమా? | 257 | 35 |
| 185. వడ్డీ కీడు | 259 | 35 |
| 186. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు | 8004 | 12 |
| **వివిధఅంశాలపైఇస్లామీయసాహిత్యం (Other Literature)** | | |
| 187. నమాజ్ | 5 | 20 |
| 188. ధర్మపథం | 8 | 15 |
| 189. ముఖ్య హితవులు | 10 | 25 |
| 190. కలిమ-యె-తయ్యిబా అర్థం | 16 | 15 |
| 191. ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్-1) | 17 | 35 |
| 192. ఇస్లాం మరియు అజ్ఞానం | 19 | 20 |
| 193. మతము-రాజకీయం | 29 | 10 |
| 194. ఇస్లాం శిక్షణ | 35 | 40 |
| 195. ఆరాధనలు | 36 | 30 |
| 196. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం | 46 | 25 |
| 197. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా? | 47 | 10 |
| 198. సందేహాలు - సమాధానాలు | 49 | 100 |
| 199. జుమా ప్రసంగాలు | 54 | 150 |
| 200. ముస్లిం పర్సనల్ లా | 58 | 35 |
| 201. ఇస్లాం దృష్టిలో మద్య నిషేధం | 64 | 25 |
| 202. ఇస్లాం అపార్థాలమబ్బుల్లో | 65 | 200 |
| 203. నమాజ్ పుస్తకం | 70 | 25 |
| 204. సంకెళ్ళు | 72 | 60 |
| 205. వెన్నెలతెరలు | 74 | 75 |
| 206. ఆరాధనలవాస్తవికత (ఖుత్బాత్-3) | 75 | 35 |
| 207. ఇస్లామీయ జీవన సరళి | 76 | 175 |
| 208. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్-4) | 78 | 25 |
| 209. హజ్ వాస్తవికత (ఖుత్బాత్-5) | 79 | 35 |
| 210. మానవ హక్కులు | 82 | 15 |
| 211. దైవదాస్యమే మానవ ఔన్నత్యం | 84 | 15 |
| 212. జాతీయ సమైక్యత | 85 | 10 |
| 213. బైబిల్‌లో ముహమ్మద్ (స) | 88 | 25 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 214. మానవులు - సమస్యలు | 90 | 40 |
| 215. దైవ మార్గంలో సతత సమరం - జిహాద్ | 93 | 15 |
| 216. టెర్రరిజం - ఇస్లామీయ బోధనలు | 95 | 18 |
| 217. హజ్రత్ సాలమ్ (రజి) | 97 | 8 |
| 218. ఇస్లాం పరిభాషలో జిహాద్ | 101 | 70 |
| 219. నవయుగం - నవతరం | 102 | 15 |
| 220. రండి! ఈ ప్రపంచాన్ని మార్చేద్దాం | 103 | 25 |
| 221. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం | 105 | 30 |
| 222. పరలోక భావన భారతీయ సంప్రదాయాలు | 107 | 25 |
| 223. అమెరికాలో నవముస్లింలవాస్తవ గాథలు | 113 | 15 |
| 224. నిన్ను నీవు తెలుసుకో | 116 | 15 |
| 225. స్వీయ సంస్కరణ | 117 | 15 |
| 226. ధర్మపథంలో అవరోధాలు | 124 | 12 |
| 227. మధురమైన మాటలు | 128 | 10 |
| 228. ఖుర్ఆన్ 24 ఆయత్‌లు అభ్యంతరాలు | 129 | 15 |
| 229. తూర్పుతావి | 130 | 30 |
| 230. ఒక మనిషి, రెండు వైఖరులు | 132 | 15 |
| 231. క్యాంపస్ గైడ్ | 134 | 50 |
| 232. తెలుగు అధికార భాష కావాలంటే? | 136 | 40 |
| 233. ప్రపంచ మతాలు - ఇస్లాం | 143 | 50 |
| 234. మేరాజ్ యాత్ర - సందేశం | 144 | 20 |
| 235. ఒడి నుండి సమాధి వరకు | 146 | 25 |
| 236. అంతరిక్ష అధ్యయనం - దివ్య ఖుర్ఆన్ | 147 | 150 |
| 237. దిక్సూచి - విజయపథానికి | 160 | 100 |
| 238. జాతి నిర్మాణంలో నైతిక విలువలు | 161 | 15 |
| 239. యదార్థాలఅద్దంలో కామన్ సివిల్ | 163 | 25 |
| 240. దైవ సాన్నిధ్యం కోసం ఏం చేయాలి? | 166 | 10 |
| 241. మహాప్రవక్త సహచరులు - సందేశ సరళి | 167 | 20 |
| 242. ఇస్లామీ ఉద్యమం - కార్యకర్తలు | 170 | 15 |
| 243. ఇస్లాం సుశిక్షణా వ్యవస్థ | 178 | 25 |
| 244. విపులా చ పృథ్వీ | 179 | 70 |
| 245. ఉర్దూ సాహిత్యం | 180 | 100 |
| 246. శిక్షణకు తొలి మెట్టు | 183 | 20 |
| 247. విజయానికి ఏకైక మార్గం ఇస్లాం | 184 | 15 |
| 248. సాహిత్యం, వాద వివాదాలు | 187 | 18 |
| 249. మానవ సేవ - దైవదాస్యం | 190 | 15 |
| 250. బర్జఖ్ (పితృలోకం) | 191 | 35 |
| 251. మద్రాసు ప్రసంగం | 193 | 18 |
| 252. ముస్లిం వేడుకోలు | 194 | 50 |
| 253. పరిస్థితులు - మన బాధ్యతలు | 196 | 12 |
| 254. సందేశ ప్రచార ఉపాయం | 201 | 100 |
| 255. ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం | 204 | 12 |
| 256. దైవప్రవక్త (స) సందేశసరళి - మన బాధ్యతలు | 205 | 25 |
| 257. ఇస్లాంలో బహుదైవారాధన లేదు | 207 | 20 |
| 258. ఇస్లాంపై విమర్శలు, జవాబులు | 209 | 60 |
| 259. నెలవంక | 210 | 86 |
| 260. మరణం నుండి మట్టిపాలయ్యేదాక | 213 | 20 |
| 261. కందక సంకేతాలు | 215 | 40 |
| 262. ధర్మప్రవేశంలో నిర్బంధం లేదు | 220 | 25 |
| 263. ఇస్లాం మార్గం | 224 | 100 |
| 264. మహావృక్షాలు (మౌలానా మౌదూది గృహస్థ జీవితం) | 225 | 30 |
| 265. ఇస్లాం సందేశం - నియమ నిబంధనలు | 227 | 15 |
| 266. ఇస్లాం పిలుపు | 228 | 120 |
| 267. సందేశ కార్యకలాపాలకు మార్గదర్శక సూత్రాలు | 231 | 30 |
| 268. 99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు | 232 | 85 |
| 269. ఇస్లాం ఆవశ్యకత | 240 | 40 |
| 270. ప్రియమైన మీకు | 241 | 20 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 271. సత్యధర్మంలో సమతాభావం | 244 | 60 |
| 272. సక్సెస్ సూక్తులు | 245 | 30 |
| 273. పూలరెమ్మ | 247 | 30 |
| 274. ఉద్యమంలో స్తబ్దత | 249 | 50 |
| 275. ఇస్లాం ప్రాముఖ్యత - హిందూ ధర్మం దృష్ట్యా | 250 | 20 |
| 276. ఒక చిన్న మాట | 251 | 12 |
| 277. యువత సమస్యలు - పరిష్కారాలు | 252 | 100 |
| 278. విశ్వాస మాధుర్యం | 254 | 35 |
| 279. ధర్మసంస్థాపనం మన బాధ్యత | 264 | 70 |
| 280. బహుదూరపు బాటసారి | 266 | 30 |
| 281. మానవ హక్కుల రక్షణ- ఇస్లాం | 270 | 90 |
| 282. అనుబంధాలు | 271 | 90 |
| 283. ఇస్లాం ఉగ్రవాదమా? ఆదర్శవాదమా? | 273 | 70 |
| 284. ఇస్లాం సంస్కృతీ సౌరభాలు | 274 | 100 |
| 285. సత్యాన్ని తెలుసుకో | 275 | 20 |
| 286. యేసుక్రీస్తు ఈసా (అలై) అందించిన శుభవార్త | 277 | 30 |
| 287. స్త్రీ పురుష సమానత్వం | 282 | 30 |
| 288. ఇస్లామీయ సంస్కృతి | 283 | 15 |
| 289. ఇస్లామీయ వ్యక్తిత్వం | 289 | 200 |
| 290. **Sang-e-Meel (Urdu)** | 290 | 200 |
| 291. ఇస్లామేతర రాజ్యం- ముస్లిములు | 291 | 50 |
| 292. శ్రేష్ఠసమాజం గమనం-గమ్యం | 299 | 50 |
| 293. షిర్క్ వాస్తవికత | 304 | 120 |
| 294. మనిషీ! నీ సృష్టికర్తను తెలుసుకో! | 305 | 100 |
| 295. మారూఫ్ వ మున్కర్ | 307 | 200 |
| 296. ఇస్లామీ ధర్మావగాహన | 1210 | 130 |
| 297. ముస్లిం పర్సనల్ లా నైతిక & న్యాయ సమస్యలు ముస్లిం మహిళల సమస్యలు - పరిష్కారాలు | ---- | 30 |
| 298. ఆలోచించడం నేరం కాదు | 309 | 70 |
| 300. అందరి ప్రవక్త ముహమ్మద్ | 310 | 30 |
| 301. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| 302. ఇస్లాం ప్రబోధిని (నర్సరీ) | 312 | 35 |
| 303. ఇస్లాం ప్రబోధిని (జూనియర్ కె.జి) | 313 | 35 |
| 304 ఇస్లాం ప్రబోధిని (సీనియర్ కె.జి) | 314 | 35 |
| 305 ఇస్లాం ప్రబోధిని (1వ తరగతి) | 315 | 35 |
| 306 ఇస్లాం ప్రబోధిని (2వ తరగతి) | 316 | 35 |
| 307 ఖుర్ఆన్ వైశిష్ట్యాలు | 317 | 60 |
| 318 రండి! నిజ ఆరాధ్య దైవాన్ని కలుసుకోండి! | 318 | 120 |
| 319 ఆలోచనలు | 319 | 200 |
| 320 విశ్వాసుల మాతృమూర్తి సయ్యీదా ఖదీజా (ర.అ) | 320 | 480 |
| 321 ఖుర్ఆన్ అవగాహనం (9వ సంపుటి) | 321 | 400 |
| 322 Islamiyat (**Nursery)** | 322 | 30 |
| 323 Islamiyat (Junior K.G.) | 323 | 35 |
| 324 Islamiyat (Senior K.G.) | 324 | 35 |
| 325 Islamiyat (Class - 1) | 325 | 50 |
| 326 Islamiyat (Class - 2) | 326 | 50 |
| 327 ఇస్లాం ప్రాథమిక శిక్షణ | 327 | 40 |
| 328 ఇస్లాం కీ బునియాది తాలీమ్ (ఉర్దూ) | 328 | 40 |
| 329 ఉజ్వల తారలు | 329 | 300 |
| 330 తెలుగు వర్ణమాల | 330 | 150 |
| 331 భాషణ | 331 | 100 |
| 332 ఎంత అద్భుతం ఈ ఖుర్ఆన్ | 332 | 50 |
| **333 విశ్వాసుల మాత సయ్యిదా ఆయిషా (ర.అ.)** | **333** | **300** |

**Bank Details: TELUGU ISLAMIC PUBLICATIONS TRUST,** Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad
**A/c. No. 1042789779 IFSC Code. CBIN0282407**
**మరిన్ని వివరాలకు సంప్రదించండి:**
**✆ 9963498695 , 9985394757**




## డిశంబర్లో గుజరాత్ ఎన్నికలు

గుజరాత్ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ చీఫ్ రాజీవ్ కుమార్ ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు దశల్లో జరగనుంది. గుజరాత్లో మొత్తం 182 శాసనసభ సీట్లు ఉన్నాయి. మొదటి దశ డిసెంబర్ 1, రెండో దశ డిసెంబర్ 5న పోలింగ్ జరగనుంది. మొదటి దశలో 89, రెండో దశలో 93 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న హిమాచల్ ప్రదేశ్‌తో పాటు గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ ఓట్ల లెక్కింపు జరగనుంది. గుజరాత్‌లో 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను బిజెపి 99 స్థానాలను, కాంగ్రెస్ 77 స్థానాలను గెలుచుకున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార బిజెపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య త్రిముఖ పోరు సాగనుంది.

## బీజేపీ వ్యాఖ్యలను తిప్పికొట్టిన నితీష్

ఇటీవల బిహార్ సీఎం నితీష్ కుమార్ అసెంబ్లీలో 200 మంది ఉర్దూ ట్రాన్స్‌లేటర్లను, స్టెనోగ్రాఫర్లను నియమిస్తూ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చారు. ఈ విషయాన్ని బీజేపీ రాద్ధాంతం చేస్తోంది. నితీష్‌కుమార్ బీహార్‌ను ఉర్దూమయం చేయాలని చూస్తున్నారని, బీహార్ అసెంబ్లీలో ఉర్దూ అనువాదకుల అవసరమేంటని ప్రశ్నించారు. ఈ నియామకాలపై బిజెపి చేసిన వ్యాఖ్యలను నితీష్‌కుమార్ ఖండించారు. పేద రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం అసత్య ప్రచారం చేపడుతోందని ధ్వజమెత్తారు. బీహార్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలన్న దీర్ఘకాల డిమాండ్‌ను కేంద్రం పక్కనపెట్టిందని, అన్ని పేద రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. సమాజంలోని బలహీన వర్గాలను ముఖ్యంగా మైనారిటీస్, దళితుల అభివృద్ధికి తమ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని... దీనిలో భాగంగా ఈ నియామకాలు చేపట్టామని అన్నారు.

## గుజరాత్ సిఎం అభ్యర్థిగా మాజీ జర్నలిస్ట్

గుజరాత్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ జర్నలిస్ట్, టివి యాంకర్ ఇసుదాన్ గాధ్వీ (40) పేరును ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రకటించారు. గుజరాత్ సిఎం అభ్యర్థి కోసం ఆప్ నిర్వహించిన సర్వేలో ఇసుదాన్ 73 శాతం ఓట్లను గెలుచుకున్నారు. ఇసుదాన్ గాధ్వీ గతేడాది జూన్‌లో ఆప్‌లో చేరారు. ఆయన రాజకీయాల్లోకి రాకముందు రాష్ట్రంలోని వార్తా చానెల్స్‌లో యాంకర్‌గా పనిచేశారు. తన లాంటి సాధారణ, నిరాడంబర రైతు కుమారుడికి కేజ్రీవాల్ ఇంత పెద్ద బాధ్యత అప్పగించారని ఇసుదాన్ పేర్కొన్నారు. గుజరాత్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు, బిజెపి నుండి అధికార పగ్గాలు చేపట్టేందుకు కేజ్రీవాల్ ప్రభుత్వం యత్నిస్తోంది. ఎన్నికల కమిషన్ గుజరాత్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో కేజ్రీవాల్ తన ప్రచారాన్ని వేగవంతం చేశారు.

## కర్ణాటకలో కొత్త పాఠశాలలకు కాషాయ రంగు

కర్ణాటకలో కొత్తగా నిర్మిస్తున్న 8,100 ప్రభుత్వ హైస్కూళ్లు, కళాశాల భవనాలకు స్వామి వివేకానంద పేరు పెట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. వివేకానందుడి బోధనల స్ఫూర్తికి ప్రతీకగా భవనాలకు కాషాయ రంగుతో తీర్చిదిద్దనున్నట్టు ప్రాథమిక విద్యా శాఖ మంత్రి బీసీ నాగేశ్ బెంగళూరులో తెలిపారు. రూ.992 కోట్ల ఖర్చుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమికోన్నత పాఠశాలలు, పీయూ కళాశాలల భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. ముస్లిమ్ బాలికలు హిజాబ్ ధరించి పాఠశాలలకు అనుమతించని ప్రభుత్వం కాషాయరంగు వేయడమేంటని కొందరు రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

## మన్మోహన్‌కు దేశం రుణ పడి ఉంది

బీజేపీ కేంద్ర మంత్రి నితిష్ గడ్కరీ డిల్లీలోని ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ప్రస్తుతం బాగా వైరల్ అవుతున్నాయి. యూపీఏ కాలంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మోదీ 'మౌన్ ప్రధాని' అని విమర్శించేవారు. అలాంటిది ఆ పార్టీ నేత మన్మోహన్‌ను ప్రశంసించడంతో అందరూ అవాక్కవుతున్నారు. ఢిల్లీలో ట్యాక్స్ ఇండియా ఆన్‌లైన్ ఫిస్కల్ హెరిటేజ్ అవార్డు-2022 ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవార్డును అందుకున్న మన్మోహన్ సింగ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు దేశం రుణపడి ఉందని అన్నారు. మన్మోహన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేసిన 1991లోనే భారత్‌లో స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థకు నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి దేశానికి కొత్త దిశను చూపారని చెప్పారు.

## జ్ఞాన్‌వాపి మస్జిదు కేసు వాయిదా..

జ్ఞాన్‌వాపి మస్జిదులో పూజలకు అనుమతించాలని దాఖలైన కేసును వారణాసి కోర్టు తీర్పు వాయిదా వేసింది. జ్ఞాన్‌వాపి మస్జిదులో 'శివలింగ ఆరాధన'కు అనుమతి ఇవ్వాలంటూ వారణాసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. జ్ఞాన్‌వాపి కాంప్లెక్స్‌లోకి ముస్లింల ప్రవేశాన్ని నిషేధించాలని కూడా పిటిషనర్ విశ్వ వేద సనాతన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి కిరణ్ సింగ్ కోరారు. జ్ఞాన్‌వాపీ కాంప్లెక్స్‌ను సనాతన్ సంఘ్‌కు అప్పగించాలని కూడా కోరుతూ మే 24న పిటిషనర్ కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదలను విన్న ఫాస్ట్ ట్రాక్ కోర్టు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) మహేంద్ర పాండే తీర్పును వాయిదా వేశారు.




## ఇస్లామ్ స్వీకరించిన ఫ్రాన్స్ మోడల్

ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మోడల్, టీవీ స్టార్ మెరీన్ అల్ హైమర్ ఇస్లామ్ స్వీకరించింది. ఆమె ఇస్లామ్ స్వీకరించినట్లుగా కలిమయె షహాదత్ చదివిన వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో షేర్ చేసింది. వీడియో షేర్ చేయడంతోపాటు 'కొన్ని నెలల క్రితమే ఇస్లామ్ స్వీకరించాను. దాన్ని ఇప్పుడు ప్రకటిస్తున్నాను. ఇది నా ఆత్మ, మనస్సు చేసుకున్న ఎంపిక. ఈ ఎంపికపై నాకు చాలా గర్వంగా ఉంది' అని రాసుకు వచ్చింది. హిజాబ్ ధరించి ఉమ్రా చేసి కాబా దగ్గర దిగిన తన చిత్రాన్ని కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ శుభ ఘడియలు నా జీవితంలో ఎంతో విశిష్టమైనవి. వాటిని వర్ణించటానికి నా దగ్గర అక్షరాలు లేవు అంటూ రాసుకొచ్చింది.

## మక్కాలో సైన్యం కోసం అంతర్జాతీయ ఖుర్ఆన్ కంఠస్త పోటీలు

సౌదీ యువ రాజు ముహమ్మద్ బిన్ సల్మాన్ పర్యవేక్షణలో మక్కాలో సైనికుల కోసం అంతర్జాతీయంగా ఖుర్ఆన్ కంఠస్త పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో 27దేశాలకు చెందిన ఖుర్ఆన్ కంఠస్తం చేసిన సైనికులు పాల్గొంటారు. ఈ సందర్భంగా పోటీ నిర్వాహకులైన అబ్దుర్రహ్మాన్ మాట్లాడుతూ, సౌదీ పాలకులు ఖుర్ఆన్ పరిరక్షణకు ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. పోటీలో పాల్గొనడానికి వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కాబా గిలాఫ్ మరమ్మతు పనులు పూర్తి

హరమైన్ షరీఫైన్ యంత్రాంగం మస్జిదె హరామ్‌లో కాబా గిలాఫ్ మరమ్మతు పనులను పూర్తి చేసింది. కాబా గిలాఫ్ ఫ్యాక్టరీ నిపుణులు మరమ్మతు పనులను చాలా వేగంగా, మెరుగ్గా చేశారని వెల్లడించింది. కాబా గిలాఫ్ మరమ్మతు పనుల కోసం నియమించిన అధికారి ఫహద్ బిన్ హుజైజ్ అల్ జాబిరీ మాట్లాడుతూ, కాబా గిలాఫ్ మరమ్మతు పనులను అప్పుడప్పుడు నిర్వహించాల్సి ఉంటుంది. నిపుణుల బృందం ప్రతిరోజూ గిలాఫ్‌ను పరిశీలిస్తుంది. ఎలాంటి మరమ్మతు చేయాల్సిన అవసరం వస్తే వెంటనే చేస్తుంది అని పేర్కొన్నారు.

## మరోసారి ఇస్రాయిల్ ప్రధానిగా బెంజమిన్ నెతన్యాహు

మాజీ పీఎం నెతన్యాహు మరోసారి ఇస్రాయిల్ ప్రధాని పీఠాన్ని అధిష్టించనున్నారు. దీంతో ఇస్రాయిల్‌లో గత మూడేండ్లుగా కొనసాగుతున్న రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడనుంది. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని రైట్-వింగ్ కూటమి 64 స్థానాలు సొంతం చేసుకున్నది. తాజాగా మరోసారి ఆయన ప్రధాని పీఠం ఎక్కనున్నారు. ఇస్రాయిల్ పార్లమెంటులో మొత్తం 120 స్థానాలు ఉన్నాయి. ఇందులో 62 సీట్లు గెలుపొందిన పార్టీయే అధికారం చేపట్టనుంది. దీంతో 73 ఏండ్ల నెతన్యాహు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించింది. ఆయన నాయకత్వంలోని లికడ్ పార్టీ సొంతంగా 32 స్థానాల్లో విజయం సాధించింది. దేశంలో గత నాలుగేండ్లలో సార్వత్రిక ఎన్నికలు జరగడం ఇది ఐదోసారి కావడం విశేషం.

## ఆర్థిక సంక్షోభంలో బ్రిటన్

బ్రిటన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. జనాభాలో దాదాపు సగం మంది ఆహార కొరతతో ఆకలి కేకలు పెడుతున్నారు. ద్రవ్యోల్బణం తారాజువ్వలా దూసుకెళ్తోంది. అష్టకష్టాలు అనుభవిస్తూ, రోజువారీ కార్యకలాపాల కోసం లండన్ ట్యూబ్ స్టేషన్‌కు వెళ్లిన ప్రయాణికులు చాలా ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడకు వచ్చే, పోయేవారికి పాపీస్ అమ్ముతూ తమ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ కనిపించారు. దీంతో అందరూ అవాక్కయ్యారు. కొందరు ఆయన వద్ద పాపీస్ కొని, సెల్ఫీలు తీసుకున్నారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. మరి కొందరు ఆయనపై విమర్శలు గుప్పించారు. చేయడానికి ఇంతకన్నా ఏం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. ఫొటోలకు పోజులిచ్చే కార్యక్రమమని ఎగతాళి చేస్తున్నారు.

## రష్యాతో చర్చలకు సంసిద్ధత తెలపండి

రష్యాతో శాంతి చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేయాలని ఉక్రెయిన్ అధికారులకు అమెరికా ప్రభుత్వం ప్రైవేటుగా విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. ఉక్రెయిన్ నుంచి రష్యా దళాలను పూర్తిగా తొలగించే వరకూ రష్యాతో చర్చలు జరిపేది లేదని ఉక్రెయిన్ బహిరంగంగా ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాతో చర్చలు అసాధ్యమని గత నెలలో ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ ఒక డిక్రీ కూడా జారీ చేశారు. ఇలాంటి పట్టుదల వదిలివేయాలని, చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేయాలని ఉక్రెయిన్‌కు అమెరికా విజ్ఞప్తి చేసినట్లు ఈ విషయం గురించి తెలిసిన అధికారులు వెల్లడించారని వాషింగ్టన్ పోస్టు తెలిపింది. ఉక్రెయిన్‌ను యుద్ధానికి ప్రోత్సహించడం తమ లక్ష్యం కాదని, రష్యాతో వాస్తవ చర్చలు జరిపి, ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఉక్రెయిన్‌కు అమెరికా తెలిపినట్లు వాషింగ్టన్ పోస్టు తెలిపింది

# మనుషులు ③ రకాలు

**దైవప్రవక్త** (సల్లం) ఉపదేశాన్ని, హజ్రత్ అబూ హురైరా(రజి) ఉల్లేఖిస్తున్నారు :

"ప్రళయదినాన ప్రజలందరూ మూడు రకాలుగా, మూడు బృందాలుగా లేపబడతారు. కాలి నడక వారు ఒక రకం, వాహనా రూఢులు మరో రకం, బోర్లాపడుకుని నడిచేవారు ఇంకో రకం."

దైవప్రవక్తా! ఈ మూడవ రకం వారు బోర్లా పడుకుని ఎలా నడవగలరు? అని అడిగితే, ఆయన ఇలా సెలవిచ్చారు : "ఎవరైతే వారిని కాళ్ళతో నడిపించాడో ఆయనే వారిని ముఖాల ద్వారా నడిచేటట్లు చేసే శక్తి కలిగి ఉన్నాడు, వీరు తమ ముఖాల ద్వారానే భూమ్మీద ఉన్న ప్రతి మిట్టపల్లాన్ని, ప్రతి ముళ్ళకంచెను తొలగిస్తూ దాటుకు వెళతారు అనే విషయాన్ని తెలుసుకోవాలి." (తిర్మిజీ)

**సంగ్రహణం :** హదీసులో ప్రస్తావించబడిన మూడు రకాల వారిని గురించి హదీసు వ్యాఖ్యాతలు ఇలా రాశారు :

కాలినడకన వెళ్ళే మొదటి బృందం సాధారణ విశ్వాసుల బృందం. సవారీలపై వెళ్ళే రెండవ రకం వారు సత్యసంధులు, దేవుని ప్రియ దాసుల బృందం. వీరికి ముందుగానే అక్కడ ఘనమైన స్వాగత ఏర్పాట్లు చేయబడి ఉంటాయి. బోర్లాపడి, ముఖాన్ని భూమికి ఈడ్చుకుంటూ నడిచే దురదృష్టవంతుల బృందం, ఈ ప్రపంచంలో దైవప్రవక్తల బోధనలు, మార్గదర్శకాల ప్రకారం సన్మార్గంపై నడవడానికి తిరస్కరించి, చివరి శ్వాస వరకూ వక్రమార్గంలోనే నడిచిన బృందం. ప్రళయం రోజున వారికి లభించే తొట్టతొలి శిక్ష ఇదే. నిటారుగా కాళ్ళతో నడిచే బదులు, బొక్కా బోర్లా, డేకుకుంటూ నడిచేటట్లు చేయబడతారు. ఏ విధంగానైతే ఈ ప్రపంచంలో కాళ్ళతో సక్రమంగా నడిచేవాళ్ళు, దారిలోని మిట్టపల్లాలు, రాళ్ళకుప్పలు, కంటకాలవంటి వాటిని తమ కాళ్ళతో తప్పించుకుంటూ ముందుకు సాగేవిధంగా. ప్రళయదినాన కూడా ఇలా బోర్లాపడి డేకేవారు, ముఖాన్ని భూమికి రాసుకుంటూ నడిచేవారు, అక్కడి మిట్టపల్లాల, అక్కడి కంటకాలను తమ ముఖం ద్వారానే తప్పించుకోగలరు. అంటే ఇక్కడ కాళ్ళతో చేసే పనులన్నీ, అక్కడ ఆ దుర్మార్గులతో తలతో, ముఖం ద్వారానే చేయించడం జరుగుతుంది.

**'అల్లాహుమ్మ లాతజ్అల్నా మిన్హుం'**

హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖనం : దైవప్రవక్త(సల్లం) ఇలా ఉపదేశించారు :

"మరణించిన ప్రతి వానికీ (మరణం తరువాత తన ఈ ఇహలోక జీవితంపై) తప్పకుండా పశ్చాత్తాపం, ఆందోళన కలుగుతుంది."

'అతడు పశ్చాత్తాపపడడానికి కారణమేమై ఉంటుంది?' అని ఆయన(సల్లం)ను అడిగినప్పుడు ఆయనిలా సెలవిచ్చారు: "ఒకవేళ మరణించిన వాడు మంచివాడు, సచ్చరితుడైనట్లయితే తాను ఇంకా మరిన్ని సత్కార్యాలు చేసి, ఇంకా ఎక్కువ పుణ్యాలు సంపాదించుకు రాలేకపొయ్యానే అని పశ్చాత్తాపం కలుగు తుంది. ఒకవేళ అతడు దుష్టుడైనట్ల యితే, తానా దుష్కార్యాలకు, పాపాలకు ఎందుకు దూరంగా ఉండలేకపోయా ననే పశ్చాత్తాపం అతనికి కలుగుతుంది." (తిర్మిజీ)

('హదీసు పరిమళం-1' పుస్తకం నుంచి)

**తుదిగీటు**




Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2020-2022 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**